తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
21 జనవరి 2025
సంపుటి : 210
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## దోషి సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు

- ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసు
- బాదితురాలి కుటుంబానికి 17 లక్షల పరిహారం
- కోల్‌కతాలోని సిల్డా కోర్టు సంచలన తీర్పు

కోల్‌కతా,
కోల్‌కతా ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసుకు సంబంధించి దోషి సంజయ్ రాయ్ కి కోల్‌కతాలోని సిల్దా కోర్టు జీవిత ఖైదు శిక్ష వేస్తూ తీర్పు నిచ్చింది. ఈ కేసులో ఇప్పటికే -మిగతా 2 లో



## ఇందిరమ్మ ఇళ్ల కోసం మరో అవకాశం

- నేటి నుంచి గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్,
కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జనవరి 21 నుంచి జరిగే గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేషన్లు స్వీకరించాలని కలెక్టర్లను -మిగతా 2 లో

# పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా

## దావోస్ చేరుకున్న సీఎం రేవంత్ బృందం



- పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం
- గత ఏడాది రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు
- ఈసారి అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా అన్న సీఎం రేవంత్

హైదరాబాద్,తరంగాలు
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేరుకుంది. ఆయనవెంట ఐటిశ్శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా -మిగతా 2 లో



## రాహుల్ గాంధీకి ఊరట

- క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హెూం -మిగతా 2 లో



## చిన్మయ్ కృష్ణ దాస్‌కు మరోసారి నిరాశ

హైకోర్టులో విచారణకు రాని బెయిల్ పిటిషన్


ఢాకా,
బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించారంటూ 'దేశద్రోహం' ఆరోపణల కేసును ఎదుర్కొంటున్న 'బంగ్లాదేశ్ సమ్మిళిత్ సనాతని జాగరణ్ జోతె' ప్రతినిధి చిన్మయ్ కృష్ణ దాస్ కు మరోసారి నిరాశ ఎదురైంది. బెయిలు కోరుతూ ఆయన హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ -మిగతా 2 లో

## సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్



- కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు
- మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్
- అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచాం
- మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,
ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ -మిగతా 2 లో



## కర్మభూమితో పాటు జన్మభూమికి పాటుపడండి

- ఐటి కోసం ఆనాడు పడ్డ కష్టానికి ఫలితం దక్కింది
- సత్య నాదెళ్ల లాంటి వారు మైక్రోస్టాఫ్ట్ సిఇవో కాగలిగారు
- కన్నవూరు కోసం పాటుపడేలా ముందుకు రండి
- మరో జన్మంటూ ఉంటే తెలుగువాడిగా పుడతా
- జ్యూరిచ్ పారిశ్రామికవేత్తల సదస్సులో చంద్రబాబు

జ్యూరిచ్,
కర్మభూమిని, జన్మభూమిని మరవ వద్దని ఎపి సిఎం చంద్రబాబు ప్రవాసాంధ్రులను కోరారు. తెలుగుజాతి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఉన్నచోట ఉంటూనే అక్కడి దేశ అభివృద్ధితో పాటు, కన్నభూమి అభివృద్ధికి కూడా తోడ్పడాలని అన్నారు. ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు అన్నారు. అందుకే రాజకీయాల్లోకి వచ్చేలా యువతను ప్రోత్సహించి నట్లు చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ -మిగతా 2 లో

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

## హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్...ముఖేశ్ అంబానీ

- ప్రమాణం చేయించిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి
- తొలుత ప్రమాణం చేసిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్




వాషింగ్టన్, తరంగాలు
అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు, అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. -మిగతా 2 లో



తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463 Tharangalu Daily News Paper

# దోషి సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు

(మొదటి తరువాయి)

విచారణను పూర్తి చేసిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. గత శనివారం సంజయ్ రాయ్ దోషి అని తేల్చింది. ఈ కేసులో సోమవారం తీర్పును వెలువరిస్తామని చెప్పిన కోర్టు.. తాజాగా అతడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. ఇక సంజయ్ రాయ్ కి ఏం శిక్ష విధిస్తారని దేశం మొత్తం తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తుండగా.. అతడికి జీవిత ఖైదు విధించారు. మరోవైపు ఇంత దారుణంగా హత్యాచారం చేసిన సంజయ్ రాయ్ కి ఉరిశిక్ష విధించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. కేసులో తీర్పు ఇవ్వడానికి ముందుగా సీల్దా కోర్టు జడ్జి జస్టిస్ అనిర్బన్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు అరుదైనది అని తాను భావించడం లేదని.. అందుకే చనిపోయే వరకు జైలు శిక్ష అనుభవించాలని తీర్పును ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితురాలి తల్లిదండ్రులకు రూ. 17 లక్షల పరిహారం చెల్లించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. 2023 ఆగస్ట్ 9వ తేదీ రాత్రి కోల్‌కతాలోని ఆర్జీకర్ హాస్పిటల్ సెమినార్ రూమ్‌లో నిద్రిస్తున్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, ఆపై హత్య జరగడం దేశంలో తీవ్ర సంచలనాన్ని రేపింది. మొదట కోల్‌కతా పోలీసులు ఈ కేసు విచారణ ప్రారంభించగా.. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో సీబీఐ రంగంలోకి దిగింది. ఈ నేపథ్యంలోనే స్పెషల్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన సీబీఐ.. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే అందులో చేర్చింది. అయితే ఈ ఘటనలో సామూహిక అత్యాచారం విషయాన్ని ఛార్జిషీట్‌లో పేర్కొనలేదు. ఆర్జీకర్ మెడికల్ ఆస్పత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్ రాయ్ ని గతేడాది ఆగస్ట్ 10వ తేదీన కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసులో అరెస్ట్ అయిన ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇంఛార్జ్ అభిజిత్ మండల్‌లకు ఇప్పటికే బెయిల్ లభించింది. ఈ ఘటనలో సాక్ష్యాలు తారుమారు చేశారనే ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. అరెస్ట్ తర్వాత 90 రోజుల్లో పోలీసులు, సీబీఐ ఛార్జ్‌షీట్ ్గ÷ల్ చేయకపోవడంతో వారికి బెయిల్ వచ్చింది. జంజ్రయాయ్‌కు జీవిత ఖైదు శిక్ష విధించింది. అతడు మరణించే వరకు జైల్లోనే ఉంచాలని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. అలాగే సంజయ్‌రాయ్‌కు రూ.50 వేల జరిమానా సైతం కోర్టు విధించింది. ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేసింది. అందులోభాగంగా మొత్తం120 మంది సాక్షులను సీబీఐ విచారించింది. దీంతో భారత న్యాయసంహిత చట్టంలోని సెక్షన్లు 64, 66,103/1 కింద సంజయ్‌కు జీవిత ఖైదు విధించింది. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలంటూ దేశవ్యాప్తంగా వైద్యులంతా ఆందోళనకు దిగారు. ఇక పశ్చిమ బెంగాల్ వైద్యులు అయితే.. తమ ఆందోళనలను మరింత ఉధృతం చేశారు. ఆ క్రమంలో వైద్య సేవలు సైతం నిలిచిపోయాయి. దీంతో వారితో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కానీ వైద్యులు.. తమ డిమాండ్లను మమతా బెనర్జీ ముందు ఉంచారు. కానీ వాటిలో కొన్నింటిని మాత్రమే ఆమె ఒప్పుకున్నారు. అనంతరం ప్రభుత్వం దిగి వచ్చి.. వైద్యులతో చర్చలు జరిపింది. అందుకు న్యాయం చేస్తామని.. అందుకు కొంత గడువు కోరింది. దీంతో వైద్యులు సానుకూలంగా స్పందించారు. కానీ ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చక పోవడంతో.. వైద్యులు మళ్లీ ఆందోళన బాట పట్టారు. మరోవైపు అత్యవసర సేవలకు ఎటువంటి అటంకం కలిగించమని వైద్యులు ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. ఇక ఈ హత్యాచార ఘటనపై ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్ సందీప్ ఘోష్ వెంటనే స్పందించారు. ఈ హత్యాచార ఘటనను ఆయన ఖండించారు. మృతురాలు తన కుమార్తెతో సమానమన్నారు. ఈ తరహా ఘటనలు భవిష్యత్తులో జరగకూడదని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆ కొద్ది రోజులకే ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ పదవికి రాజీనామా చేశారు. ఆయితే ఆ వెంటనే ఆయన్ని మరో మెడికల్ కాలేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమించింది. క ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్న సమయంలో సందీప్ ఘోష్ పై పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కోర్టు జోక్యం చేసుకొని.. ఆయనను విధుల నుంచి తప్పించాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం విదితమే. ఇక ఇదే తనను బలి పశువును చేశారంటూ నిందితుడు సంజయ్ రాయ్.. కోర్టుకు విన్నవించుకొన్నాడు. అంతేకాదు.. విధులకు హాజరైన ట్రైయినీ వైద్యురాలు.. రాత్రి 11.00 గంటల సమయంలో సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకొనేందుకు వెళ్లింది. ఆ ఉదయానికి ఆమె హత్యాచారానికి గురై విగత జీవిగా మారింది. అయితే సెమినార్ హాల్‌లో సీసీ టీవీ కెమెరాలు లేకపోవడం గమానార్హం.

# పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా

(మొదటి తరువాయి)

పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా దావోస్ లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగ్రశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

# కర్మభూమితో పాటు జన్మభూమికి పాటుపడండి

(మొదటి తరువాయి)

ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన ఆయన జ్యూరిచ్‌లో అక్కడి పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. యూరప్‌లోని 12 దేశాల నుంచి వ్యాపారవేత్తలు ఈ సమావేశానికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తాను బిల్‌గేట్స్‌ను కలవడం ద్వారా హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ వచ్చిందని, సత్యానాదెళ్ల లాంటి వారు ఇప్పుడు సిఇవో అయ్యారని చంద్రబాబు అన్నారు. తాను ఐటి గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్యంగా చూశారని, కాని ఇవాళ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు దూసుకు పోతున్నారని అన్నారు. ఎపిలో ఇప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 2004లో అధికారం కొనసాగివుంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు. ఎపిలో గత ఐదేళ్లలో విధ్వంసం సాగిందన్నారు. తాను విజన్ 2047తో ముందుకు వెళుతున్నానని అన్నారు. ప్రధాని మోడీ దేశం కోసం వికసిత్ భారత్‌తో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ తెలుగువారుంటారని, అవకాశం ఉన్న ప్రతిచోటుకీ మనవాళ్లు వెళ్లిపోతారని చెప్పారు. 'అన్ని దేశాల్లో తెలుగువాళ్ల ఫుట్ ప్రింట్ ఉంటుంది. అదే మన గొప్పతనం. తెలుగువాళ్లు ఎక్కడైనా గొప్పగా పని చేస్తారు. రాణిస్తారు. పట్టుదల ఎక్కువ. నైపుణ్యాలు పెంచుకుంటారు. నేను జైల్లో చేసిన న్యాయ పోరాటానికి మద్దతుగా నిలిచారు. అప్పుడు ఇన్ని దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారా? అని ఆశ్చర్యపోయా. మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టించాలని దేవుడిని కోరుకుంటున్నా. యువతలో సరికొత్త ఆలోచనలు రావాలి. చైతన్యవంతులు కావాలి' 'ఆ రోజుల్లో ఐటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చా. అనేకమంది యువత గ్రామాల నుంచి నగరాలకు వచ్చి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి, ఐటీ రంగంలోకి వచ్చారు. హైదరాబాద్‌లో భూములు అమ్ముకోవద్దని అనేకమందికి చెప్పా. ఇక్కడి భూములకు మంచి ధర వస్తుందని ఆనాడే చెప్పా. తెలంగాణలో అత్యధిక తలసరి ఆదాయానికి హైదరాబాద్ సంపదే కారణం. చదువులో ఆడపిల్లలపై వివక్ష చూపించొద్దని ఆనాడే చెప్పాను. ఇప్పుడు ఏ ఐటీ కంపెనీకి వెళ్లినా అమ్మాయిలు కనిపిస్తున్నారు.

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

(మొదటి తరువాయి)

1861లో అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. దేశ, విదేశీ అతిథులతో క్యాపిటల్ హిల్ రోటుండా కిటకిటలాడింది.

ప్రమాణస్వీకారోత్సవానికి ముందు జో బైడెన్‌ను కలిసేందుకు ట్రంప్ శ్వేత సౌధానికి వెళ్లగా.. ఆయనకు బైడెన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం శ్వేతసౌధం

నుంచి వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్‌లో జరిగే ప్రమాణస్వీకారోత్సవానికి జో బైడెన్, ట్రంప్ ఒకే వాహనంలో వెళ్లారు. భారత్ తరఫున ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ తరఫున హాజరైన జైశంకర్.. ట్రంప్‌నకు మోదీ రాసిన లేఖను అందజేసారు. మెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకార వేడుకకు భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే అరుదైన గౌరవం తనకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు ముకేశ్ అంబానీ దంపతులు సైతం హాజరయ్యారు. పలువురు అమెరికా మాజీ అధ్యక్షులు సతీసమేతంగా ఈ వేడుకకు విచ్చేశారు. బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్, జార్జి డబ్ల్యూ బుష్, లారా బుష్ తదితరులు విచ్చేశారు. బరాక్ ఒబామా హాజరైనప్పటికీ మిచెల్లీ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందే ప్రకటించారు. అమెరికా సుప్రీంకోర్టుకు చెందిన తొమ్మిది మంది జడ్జిలు ఈ వేడుకకు హాజరయ్యారు. ట్రంప్ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న నేతలతో పాటు వివేక్ రామస్వామి, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకర్ బర్గ్, టిమ్ కుక్, సుందర్ పిచాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం మరో అవకాశం

(మొదటి తరువాయి)

ఆదేశించారు సీఎస్ శాంతి కుమారి. దీనికి సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ పంపించారు. గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరించాలి. ఒకే కుటుంబం నుంచి వేరే పడ్తున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు తీసుకోవాలి. కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్ లో స్పష్టం చేశారు.

# రాహుల్ గాంధీకి ఊరట

(మొదటి తరువాయి)

మంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు. ఆ ఘటనలో రాహుల్‌పై క్రిమినల్ డిఫమేషన్ కేసు బుక్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా పరువునష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాహుల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్.. జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి జార?ండ్ కోర్టు నిరాకరించింది. దీంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టులో తనపై విచారణను రద్దు చేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం.. ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణపై స్టే విధించింది. ఈ మేరకు జార్ఖండ్ ప్రభుత్వానికి, బీజేపీ నేత నవీన్ ఝాకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

# చిన్మయ్ కృష్ణ దాస్‌కు మరోసారి నిరాశ

(మొదటి తరువాయి)

సోమవారం నాడు విచారణకు రాలేదు. వచ్చే వారం విచారణకు వచ్చే అవకాశం ఉందని ఆయన తరఫు న్యాయవాది తెలిపారు. చిన్మయ్ బెయిలు పిటిషన్‌ను చిట్టగాండ్‌లోని దిగువ కోర్టు జనవరి 2న తోసిపుచ్చింది. దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కాగా, చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ జనవరి 12న హైకోర్టులో పిటిషన్ వేశామని, 20న విచారణకు రావాల్సి ఉందని ఆయన తరఫు న్యాయవాది చెప్పారు. అయితే, పెండింగ్ కేసులను సీరియల్ ప్రకారం కోర్టు విచారణ జరుపుతుందని, ఆ ప్రకారం వచ్చే వారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి కేసులను ఆది, సోమవారాల్లో మాత్రమే హైకోర్టు విచారణ జరుపుతుందని చెప్పారు. ఇస్కాన్' మాజీ ప్రచారకర్తగా ఉన్న చిన్మయ్ దాస్‌ను గత ఏడాది నవంబర్ 25న ఢాకాలోని హజ్రత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ మరుసటి రోజు కోర్టు ముందు హాజరుపరిచారు. బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారంటూ చిన్మయ్‌పై దేశద్రోహం కేసు నమోదు కావడంతో ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. జైలుకు పంపుతూ ఆదేశాలిచ్చింది. దీంతో కోర్టు వెలువల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆయనను విడిచిపెట్టాలంటూ హిందూ అనుకూల వాదులు, ఆయన అనుయాయులు ఆందోళనకు దిగారు. దీంతో వారికి, పోలీసులకు మధ్య ఘర్షణ నెలకొంది. చిన్మయ్ అరెస్టుకు వ్యతిరేకంగా ఢాకా, ఇతర ప్రాంతాల్లో నిరసనలు వెల్లువెత్తాయి.

# సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

(మొదటి తరువాయి)

ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం పని చేశారు. కార్మికుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది. అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచారు. మినీ అంగన్‌వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగానే పోలీసులు కూడా ప్రవర్తించారు. ఆశావర్కర్లకు జీతాలు రూ. 2500 ఉంటే రూ. 9750 దాకా తీసుకువెళ్లాం. ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు పెంచినం. అన్ని రంగాల్లో పని చేసే కార్మికులను గుండెల్లో పెట్టుకున్నామని కేటీఆర్ తెలిపారు. హెూంగార్డుల విషయం బాధాకరం. మొన్న ఒక హెూంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది. పోలీసులతో సమానంగా పే స్కేలు వచ్చేది.. మూడు పూటల అన్నం తింటున్నాం అంటే కేసీఆర్ పుణ్యమే అని ఆ హెూంగార్డు చెప్పి బాధపడ్డాడని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచారు. దేశంలో అత్యధిక జీతాలు పొందుతున్న ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులే. ఇది చిన్న విషయం కాదు. కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశాం. అలాగే నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చాం. 26 లక్షల మంది ప్రయివేటు డ్రైవర్లకు 5 లక్షల జీవిత బీమా ఇచ్చారు కేసీఆర్. వైద్య రంగం, మున్సిపల్ రంగంలో జీతాలు పెంచుకుంటూ పోయామని కేటీఆర్ తెలిపారు.

# పట్టణాభివృద్ధికి కృషి చేస్తా





-వారం వ్యవధిలోనే రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

-నిధుల కేటాయింపులో రాజకీయాలకు తావివ్వను

-ప్రస్తుత పాలకవర్గానికి గుర్తింపు తెచ్చేందుకే ముమ్మరంగా శంకుస్థాపనలు

-శంకుస్థాపన సభల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

-కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.4.42కోట్ల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/ జనవరి 20 (తరంగాలు):**

కొత్తగూడెం పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పది వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని



శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో అయన మాట్లాడారు. ఈ నెల 26న మున్సిపల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటంతో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరంగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నామని వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు డ్రైన్లు వార్డు ప్రధాన రహదారులు కమ్యూనిటీ హాళ్ల అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు ఎంపవర్మెంట్ సెంటర్లు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు ప్రధాన రహదారిలో పార్కింగ్ స్థలాల సెంట్రల్ లైటింగ్ సిసి కెమెరాల ఏర్పాటపై చర్యలు చేపట్టామని త్వరలో నగరంగా ఆవిష్కరించబడుతున్న కొత్తగూడెంను అభివృద్ధి సౌకర్యాల కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. శంకుస్థాపన పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని ఎలాంటి అవినీతి జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, అనిల్, పరమేష్ యాదవ్, లక్ష్మణ్, నేరెళ్ల సమైక్య, కోలాపూరి ధర్మరాజు, కె సుజాత, భీమా శ్రీవల్లి, బండి నర్సింహారావు, దుర్గ, భూక్యా శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జి.వీరాస్వామి, కందుల భాస్కర్, మునిగడప వెంకటేశ్వర్ రావు, పిడుగు శ్రీనివాస్, ముడెత్తుల శ్రీనివాస్, విజయ్, పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, ఫహీమ్, సుధాకర్, జహీర్, వుల్లోజు వెంకట్, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి





**చెన్నారావుపేట,జనవరి 19, తరంగాలు :**
మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు చల్లా రాఘవరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అందే శంకర్ 1-1/2ఎకరం నర భూమిని 2019నుండి కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. తన కొడుకు ఉన్నత చదువుల కోసం 55000 తీసుకోగా మరోసారి తన అవసరం కోసం శంకర్ అతని దగ్గర నుంచి ఆరోగ్యం బాగాలేక 2 రెండు లక్షల రూపాయలు తీసుకోగా మొత్తం డబ్బులు 2 లక్షల 55 వేలు అప్పుగా తీసుకున్నాడు. ఎన్నిసార్లు డబ్బులు కావాలని అడిగిన కూడా ఇవ్వకుండా భూమి అమ్మిన తర్వాత ఇస్తానని మాటలు చెబుతూ ఇప్పుడు అప్పుడు అని వస్తున్నాడు.నేను కౌలు తీసుకొని సాగు చేస్తున్న వ్యవసాయం భూమి వద్ద ఎవరు లేని సమయంలో సుమారు 20 గుంటల మొక్కజొన్న పంటను పీసులు తోడిచేతికి అందచిన పంటను కొడవళ్లతో కోశారు. సుమారు పంట నష్టం 50,000 నష్టం వాటిల్లిందని బాధితులు చల్ల రాఘవరెడ్డి తెలిపారు పంట నష్టం చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు చల్ల రాఘవరెడ్డి తెలిపారు.

## నల్లగొండలో రైతు దీక్ష చేసి తీరుతాం



**ఆలేరు ఆర్సీ, జనవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వారు నల్లగొండలో రైతు దీక్షకు అనుమతి ఇవ్వలేదంటేనే ప్రభుత్వం యొక్క డొల్లతనం బయటపడుతుంది. రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా 15 వేలు ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసింది.నల్లగొండలో రైతుదీక్ష చేసి తీరుతాం అనుమతులు ఇచ్చిన ఇవ్వకున్న దీక్ష జరుగుతుంది. రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలి ఎన్ని కేస్ లు పెట్టిన కాంగ్రెసును నిలదిస్తూనే ఉంటాం. కాంగ్రెస్ను వెంటాడుతాం, వేటాడుతాం, అన్నదాతలకు భరోసాగా పోరాటం చేస్తాం అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రకటనలో తెలిపారు.

## గ్రామ సభలపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

ఈనెల 21నుంచి 24 వరకు గ్రామ సభలు




**ఆలేరు ఆర్సీ, జనవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సోమవారం రోజున మండల పరిషత కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి 4 పథకాలకు సంబంధించిన లబ్ధిదారులను ఎంపిక చేయబడును అని అన్నారు.వారు గ్రామసభలలో గ్రామ ప్రజలందరూ పాల్గొని లబ్ధిదారుల ఎంపికకు సహకరించగలరని కోరడమైనది. ఇట్టి కార్యక్రమానికి ఎంపీడీవో జె రాములు నాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్, ఇంచార్జి ఎంపిఓ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి,డిప్యూటి తహశీల్దార్ ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి


-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ ప్రతినిధి ,20 జనవరి, తరంగాలు :**
రేషన్ కార్డ్లు, ఇందిరమ్మ ఇండ్ల కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 16వ డివిజన్ జాన్ పాక ప్రాంతంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జారీ కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం సర్వే కోసం నియమించిన బృందంతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన వారు ఎవరు కూడా మిస్ కాకుండా చూడాలని, రిమార్కులు సరిగా రాయాలని అన్నారు. మిస్ అయిన వారు గ్రామసభల్లో దరకాస్తూ చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.అర్హులందరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే వార్డు, గ్రామసభలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు.గతంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల మాదిరిగానే నిర్వహించాలని,రోజు ఒక వార్డు లో మాత్రమే వార్డు సభలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జీడబ్ల్యూఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి





-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా

**వరంగల్ ప్రతినిధి,జనవరి 20,తరంగాలు :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై జరుగుతున్న సర్వేను పకడ్బందీ గా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు.రాయపర్తి మండలం గన్నారం,వర్ధన్నపేట మండలం రామోజీ తండాలో జరుగుతున్న సర్వే తీరును జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం పరిశీలించారు.సర్వేలో ఎదురవుతున్న సమస్యలను సర్వే టీం లతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్య మల్లు అనే రైతు కలెక్టర్ తో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం



చేస్తూ, ఈ తండాలో అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలని,రోడ్డు కూడా అవసరం ఉందని, వివిధ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ.. గ్రామసభల్లో సమస్యలపై వినతులు స్వీకరిస్తారని, ఏ సమస్యలున్నా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై నిర్వహిస్తున్న సర్వనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేలా చూడాలని సర్వే టీంను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పి సీఈఓ రాంరెడ్డి,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, సివిల్ సప్లయ్ డీఎం సంధ్యారాణి,వర్ధన్నపేట తహసిల్దార్ విజయ్ సాగర్,రాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్,ప్రత్యేక అధికారి ఫిషరీస్ నాగమణి,సర్వే టీం సభ్యులు తదితరులు ఉన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## ఆలేరు పెద్దమ్మ తల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో టిఎంజీఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రసాద్ ముదిరాజ్ కు ఘనంగా సన్మానం



**ఆలేరు ఆర్సీ, జనవరి 20(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్(కానిస్టేబుల్) తెలంగాణ స్టేట్ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టిఎంజీఎ)రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనను ఆలేరు పెద్దమ్మ తల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసాద్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల సమస్యలను,ఉద్యోగుల సమస్యలను,ఉద్యోగాలలో,రాజకీయంలో జరుగుతున్న అన్యాయాలను తొలగించేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం మా మొదటి లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పొన్నం బాలయ్య ముదిరాజ్,ఉపాధ్యక్షులు నీల మధుసూదన్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి నీల నరేష్ ముదిరాజ్,కోశాధికారి పుర్మ ఉపేందర్ ముదిరాజ్,సహాయ కార్యదర్శి కుంచం ఆంజనేయులు ముదిరాజ్,మాటూరి సంతోష్ సలహాదారులు అంకర్ల యాదగిరి, యాట కృష్ణ,గోపరాజు కొండల్, దాసరి కరుణాకర్,పూల హుస్సేన్, పూల అశోక్,దండు కుమార్, సౌడాల క్రాంతి,చందం బాలకృష్ణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రహీంఖాన్ పేట శ్రీ మహాలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఎన్నిక

**-ఆలయకమిటీ అధ్యక్షునిగా బూరుగు వెంకటేశం గౌడ్**



**ఆలేరు ఆర్సీ, జనవరి 20 (తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం రహీంఖాన్ పేట గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ మహా లింగేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులుగా బూరుగు వెంకటేషం గౌడ్,ఉపాధ్యక్షులుగా బూడిద నరేందర్, దుంప(పెద్ద) పరుశరాములు, దుంప(చిన్న) పరుశరాములు, కార్యదర్శిగా యముడాల ఆంజనేయులు, గౌరవ సలహాదారులుగా కొత్త మోహన్ రెడ్డి, పాసికంటి లక్ష్మీ నరసయ్య, కొత్త అనంత రెడ్డి,మెంబర్స్ గా బిల్లా బంగారు రెడ్డి,గంగధారి నర్సయ్య, మెరుగు నరసయ్య, జోగు మత్స్యగిరి,గుండా సమ్మయ్య,కలువల నర్సయ్య లను గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేప నరసింహమూర్తి వేద పండితులు, తాళ్లపెల్లి శివయ్య,గుణగంటి బిక్షం,మల్లెల పర్వతాలు మాజీ సర్పంచ్,మెరుగు అంజయ్య, తాళ్లపెల్లి స్వామి,సుధాగాని భాస్కర్,బూరుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా యెర్రా సర్వేష్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/ జనవరి 20(తరంగాలు)** రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షుడిగా యెర్రా సర్వేష్ ను నియమిస్తూ సంస్థ వ్యవస్థాపకులు యెర్రా కామేష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత 21 సంవత్సరాలుగా రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పలు క్రీడా పోటీలు రక్తదానం డాన్స్ పోటీలు మహిళలకు ముగ్గుల పోటీలేకాకుండా కరోనాలాంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు నిత్యావసరాల పంపిణీ వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. దివంగత రాజేందర్ చిన్న తమ్ముడైన సర్వేష్ కు ఈ భాధ్యతలను అప్పగించడం జరిగిందని గతంలో మాదిరిగానే భవిష్యత్తులో కూడా ఈ సేవా సంస్థ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా నియమితుడైన సర్వేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థలకు సహకరించాలని కోరారు. తనపై నమ్మకంతో ఆర్.జె.ఎస్.ఎస్ అధ్యక్షుడిగా నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు యెర్రా కామేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి





**-కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు**

**ఆలేరు ఆర్సీ, జనవరి 20(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వారి సంక్షేమానికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యము చేస్తున్నదని ఇప్పటికైనా ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని వారికి రావలసిన పెండింగ్ ఎక్స్ గ్రేషియాలను బాధిత కుటుంబాలకు తక్షణమే అందించాలని. నందనంలో తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ నీర కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని.వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ మోకు లను తక్షణమే అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియాలకు నిధులు కేటాయించి బాధితులకు అందించాలని. జిల్లాలో వృత్తి చేస్తున్న ప్రతిగీత కార్మికుడికి సేఫ్టీ మోకులను అందించాలని కోరుతూ జరిగిన మహా ధర్నా జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన మాట్లాడుతూ చేతి వృత్తులలో అతి ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టివృత్తిని గీత కార్మికులు తమ జీవన ఉపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో మన జిల్లాలో 18 వేలకు పైగా గీత కార్మికులు వృత్తి చేస్తున్నారని ఈ వృత్తి చేస్తున్న క్రమంలో ఈ సంవత్సర కాలంలో జిల్లాలో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా 80 మందికి పైగా వృత్తిలో ప్రమాదానికి గురయ్యారని వారందరికీ ఎక్స్ గ్రేషియాలు మంజూరు అయినవి. కాని ప్రభుత్వము వాటికి నిధులు కేటాయించకపోవడంతో అట్టి కుటుంబాలు చాలా దీన అవస్థ పరిస్థితులలో ఉన్నారని తక్షణమే ప్రభుత్వం నిధులు కేటాయించి బాధిత కుటుంబాలకు అందించాలని. భువనగిరి మండలం నందనం గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో శంకుస్థాపన చేసిన తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ నీరా కేంద్రం ఇప్పటివరకు ప్రారంభించకపోవడం చాలా బాధాకరం అని గత ప్రభుత్వం శిక్షణ కేంద్రానికి కావాల్సిన బిల్డింగు యంత్రాల ఏర్పాటుకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేసిందని ఇప్పుడైనా నీర కేంద్రాన్ని వెంటనే ఈ ప్రభుత్వం ప్రారంభించి గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని కోరుతున్నామని అదేవిధంగా జిల్లాలో వృత్తి చేస్తున్న 18 వేలకు పైగా గీత కార్మికులకు వృత్తిలో ప్రమాదాల నివారణ కోసం ఇస్తున్న సేఫ్టీ మోకులను అందించాలని వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి ఉచితంగా మోటార్ సైకిల్ ఇవ్వాలని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం గీత కార్మికుల పెన్షన్ 4000 రూపాయలుగా ఇవ్వాలని వృత్తి చేస్తున్న గీత కార్మికుడు సహజ మరణం పొందిన ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబానికి వచ్చేలా గీతన్న బీమా పథకం వర్తింపజేయాలని ప్రతి గీత కార్మికుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ప్రతి సొసైటికి ఐదు ఎకరాల భూమి కేటాయించి తాటి ఈత చెట్ల పెంపకానికి కావలసిన నీటి సదుపాయం ప్రభుత్వమే కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్,గాజుల ఆంజనేయులు, నమిలే మహేందర్, అంతటి అశోక్ , జిల్లా నాయకులు మారగోని శ్రీరామ మూర్తి, కొక్కొండ లింగయ్య ,పండాల మైసయ్య, రంగ కొండల్,కొండ అశోక్, బావండ్ల పల్లి బాలరాజు, పులి భిక్షం, ఎర్ర రవీందర్ , సీసా కృష్ణ, ఎరుకల బిక్షపతి, చెరుకు బాలరాజు, మారగోని అశోక్, నిడిగొండ బాలరాజు, కుర్మిండ్ల ఈశ్వర్, మిట్ట శంకరయ్య, పబ్బతి మల్లయ్య, బత్తిని సత్యనారాయణ, బీసు సత్తయ్య, పంజాల నరసయ్య చెరుకు మల్లేష్, పరకాల అంజయ్య, పూజారి కుమార స్వామి, పంజాల సైదులు,సూదగాని సత్య రాజయ్య, ఎరుకలి పాపయ్య, బుడిగె బిక్షపతి, బైరి మహేందర్, కూనూరు మహబూబ్ పేట మాజీ సర్పంచులు అబ్బగాని వెంకట్, గాజుల మల్లేష్ ,మాటూరు కృష్ణమూర్తి, సూదగాని పర్శరాములు, గడ్డమీది రామచందర్, బాధితులు తోట ఆంజనేయులు బొల్లెపల్లి సత్తయ్య , రమేష్, పొన్న గాని సుప్రజ, జిల్లాలోని అన్ని మండలాల మండల అధ్యక్షులు కార్యదర్శులు వివిధ సొసైటీ అధ్యక్షులు గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్లలో మార్పులు చేర్పుల వివరాలు నమోదు చేయక పోవడంతో అవస్థలు పడుతున్న ప్రజలు....

**-డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ.**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి20, తరంగాలు** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ అభివృద్ధి,ఉపాధి పథకాలకు ఆధార్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడానికి చర్యలు చేపట్టడంతో గతంలో ఆధార్ కార్డులో నమోదు చేసుకున్నప్పుడు ఆధార్ సెంటర్ల నిర్వహకులు ఇష్టానుసారంగా వ్యవహరించి నిరక్షరాస్యులు పేద ప్రజల వివరాలను చాలావరకు తప్పులుగా నమోదు చేసి ఉండటం వలన అట్టి పేదవారు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఉపాధి పథకాలు పొందలేక అనర్హులుగా మిగిలి పోయారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆధార్ కార్డులో నమోదైన తప్పులను వివరాలను సరి చేసుకొని సక్రమమైన వివరాలను నమోదు చేసుకోవాలని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఉపాధి పథకాలను పొందాలని కోరడంతో హుజూర్ నగర్ నియోజకవర్గంలో ప్రజలు తమ పనులు మానుకొని ఆధార్ సెంటర్ల చుట్టూ సంబంధిత ఆధారాల ప్రతులతో తిరుగుతున్నప్పటికీ ఆధార్ సెంటర్ల నిర్వహకులు కేవలం ఆధార్ కార్డు అప్డేట్ మాత్రమే చేస్తున్నారు. ఆధార్ లో నమోదైన తప్పులను సరి చేయడం లేదని ఆరోపించారు . ఆధార్ సెంటర్ ల నిర్వహకులు ఆధార్ లోని తప్పులను సరి చేయకపోవడంతో వివిధ ప్రాంతాలలోని ఆధార్ సెంటర్ల చుట్టూ ప్రజలు ప్రతిరోజు తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్న విషయం ప్రభుత్వ పథకాల లబ్ధి పొందలేకపోతున్న విషయం హుజూర్ నగర్ ఆర్డీవో కు,తహసిల్దార్ కి మున్సిపల్ కమిషనర్ కి సోమవారం డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ కలిసి వినతి పత్రం అందించారు.

# విమల్ సీడ్స్ వాడండి... అధిక దిగుబడి సాధించండి..

**-వజ్రం 2244 ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన నాగుర్ల**

**-తెగుళ్లను తట్టుకునే రకాలను ఎంచుకోండి**

**-తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు**




**పరకాల,జనవరి 20, తరంగాలు:** మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి కొత్త వంగడాలను ఎంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు అన్నారు.కొత్త సాంకేతికతతో తయారయ్యేటు వంటి విమల్ సీడ్స్ వారి వజ్రం 2244 అనే వంగడం పరకాలలోని మణికంఠ ట్రేడర్స్ శ్రీ రాం రవీందర్ ద్వారా విక్రయించి గోరుకొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన తనుగుల రమేష్ అనే రైతు పెట్టడం జరిగిందని అన్నారు.ఈ మిర్చి పంట బాగా పూత, ఖాతా, కాసిందని అన్నారు. ప్రస్తుతం మిర్చి పంటలో వచ్చేటువంటి తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో అధిక మిరపకాయలు పడ్డాయని,అధిక దిగుబడి సాధించవచ్చని,రైతుకు అధిక దిగుబడి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.రైతులు నాణ్యమైన వంగడాలు వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చని అన్నారు.కాతా బాగా కాసిందని కింది నుండి పై దాకా ఒకే విధంగా బాగా కాపు కాసి చెట్టు వంగిపోయింది అని అన్నారు. చుట్టుప్రక్కల 25 గ్రామాల నుండి వచ్చినటువంటి సుమారు 400 మంది రైతులు వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించి,తమ యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు. పంటలకు సంబంధించినటువంటి వివిధ వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ మరియు మణికంఠ ట్రేడర్స్ శ్రీ రాం రవీందర్,విమల్ సీడ్స్ ఎండిఓ లు కొడారి రాజు,నాగుర్ల విక్రమ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి


**-తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందజేత**



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 20, తరంగాలు**

తెలంగాణ మలిదశ ఉద్యమ రాష్ట్ర సాధన లో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి,ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి ల ఆధ్వర్యంలో హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, 250 చదరపు గజాల ఇంటి స్థలము, ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే భరించి, నెలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి, సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ తదితరులు ఉన్నారు.

# పదవిని పదవిగా కాకుండా బాధ్యతగా పనిచేయాలి





**-రోడ్లు ,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ ఆర్సి,డిసెంబర్ 20,తరంగాలు :**

ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయ పాలకవర్గం చైర్మన్, డైరెక్టర్లు వారికి లభించిన పదవిని పదవిగా కాకుండా బాధ్యతగా పనిచేయాలని రోడ్లు ,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు.సోమవారం ఆయన దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవునికి సేవ చేస్తూనే భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, పాలకవర్గం దేవునికి భక్తులకు అనుసంధానంగా ఉండాలని, దేవాలయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. దేవాలయానికి నల్గొండ నుండే కాకుండా, హైదరాబాద్ నుండి కూడా భక్తులు వచ్చే విధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రేణుక ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధిలో భాగంగా 15 రోజుల్లో చుట్టుపక్కల అంతర్గత రహదారులు మంజూరు చేయడమే కాకుండా పూర్తి చేస్తామని తెలిపారు. దేవాలయ ఫంక్షన్ హాల్ కళ్యాణ మండపం ఎత్తు పెంచేలా కృషి చేస్తామని, దేవాలయ సౌకర్యాల కోసం 4 కోట్ల బడ్జెట్ అవుతుందని , ఇందుకు ప్రభుత్వం తో పాటు , పాలకవర్గ సభ్యులు సైతం ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు.కనగల్ మండలం లో రహదారుల అభివృద్ధికి గాను రోడ్లు, భవనాల శాఖ ద్వారా సుమారు100 కోట్ల రూపాయలను ఇది వరకే మంజూరు చేసామని,దోరేపల్లి నుండి పగిడిమర్రి, గుర్రంపల్లి వరకు 50 కోట్లు, పగిడిమర్రి నుండి సోమన్నవాగు ,సాగర్ రోడ్డు వరకు 40 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈనెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అందరికీ అందజేస్తామని మంత్రి తెలిపారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ...అర్వపల్లి -దానం చెర్ల రహదారిపై అర్వపల్లి వద్ద ఫ్లైఓవర్ కోసం భూములు పోతున్నాయని అపోహలను సృష్టిస్తున్నారని ,ఇది ఎంత మాత్రం నిజం కాదని తెలిపారు. కనగల్ జంక్షన్ అభివృద్ధి చేసినట్లుగానే అర్వ పల్లి జంక్షన్ వద్ద ప్రమాదాల నివారణకు జంక్షన్ అభివృద్ధి పనులు మాత్రమే చేపట్టేందుకు సర్వే నిర్వహిస్తున్నామని,అక్కడ ఎలాంటి ఫ్లై ఓవర్ నిర్మాణం జరగడంలేదని, ఇందుకోసం ప్రజలకు సంబంధించి ఒక్క ఇంచు భూమిని కూడా తీసుకోవటం లేదని మంత్రి స్పష్టం చేశారు.జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణకు మాత్రమే చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రివివరించారు. నల్గొండ జిల్లా అభివృద్ధిలో భాగంగా త్వరలోనే 900 కోట్ల రూపాయలతో ఏఎంఆర్పి ప్రధాన కాలువ, డిస్ట్రిబ్యూటరీ కాలువల లైనింగ్ పనులు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.ఎస్ ఎల్ బి సి ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నామని, బస్వాపూర్ పథకాన్ని నెలలోనే పూర్తి చేస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వం 10 ఏళ్ల నుండి నుండి ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేదని ,ఇప్పుడు తమ ప్రభుత్వం కొత్తగా 40 లక్షల రేషన్ కార్డులు ఇవ్వనున్నదని, ఈ నెల 27 నుండి రేషన్ కార్డులతో పాటు,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నామని, పాత రేషన్ కార్డులు అలాగే కొనసాగుతాయని, కొత్త కార్డులు 40 లక్షలు ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.కాగా దర్వేసి పురం శ్రీమతి రేణుక ఎల్లమ్మ నూతన పాలకమండలి చైర్మన్ గా వెంకట్ రెడ్డి,డైరెక్టర్లు ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వై అశోక్ రెడ్డి,ఆర్ అండ్ బి అధికారులు,తహసిల్దార్, ఇతర అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలతో కుంచించుకు పోతున్న ఖానాపురం చెరువు

**-రక్షించండని అధికారులకు సిపిఎం వినతి**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 20(తరంగాలు) ఖమ్మం :**

ఖానాపురం హవేలి: ఖానాపురం చెరువు చుట్టూ ఉన్న ప్రాంతం చెరువుకి వెళ్లడానికి ఇల్లెందు మెయిన్ రోడ్ నుంచి డొంక రోడ్డు చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డు క్రమేపి ఆక్రమణలకు గురవుతున్నదని,ఈ ఆక్రమణల వలన రాను రాను చెరువు కుంచించుకు పోతున్నదని అడిగే వారు లేక కబ్జాదారులు ఇష్టారీతిగా చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఇదంతా గతంలో ఉన్న మరియు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల అండదండలతో,అధికార బలంతో జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్,ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు,తక్షణమే అధికారులు స్పందించి ఖానాపురం చెరువును కబ్జాదారుల నుండి రక్షించి చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డును ఫార్మేషన్ చేయాలని,ఇల్లందు మెయిన్ రోడ్డు నుండి చెరువు కట్టకు వెళ్లే దారిని కూడా రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.సోమవారం ఖానాపురం హవేలీ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఖానాపురం చెరువును, కబ్జాకు గురైన స్థలాలను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ గతంలో ఈ చెరువు నుండి నీటిని వ్యవసాయ భూములకు వాడుకునే వారని క్రమేపి ఖమ్మం నగరం విస్తరణలో భాగంగా ఖానాపురం గ్రామం కూడా విస్తరించి చిన్నచిన్న కాలనీలు,ప్రాంతాలుగా విస్తరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్నటువంటి మురికి నీటితోపాటు పైన ఉన్న పాండురంగాపురం,జయనగర్ డ్రైనేజీ వాటర్ అంతా చెరువులోకి వదలటం వల్ల చెరువులో నీరు కూడా కలుషితమై చేపలు పట్టుకునే బెస్త వారికి కూడా ఇబ్బందికరంగా తయారైందని, అలాగే చెరువు అలుగు వద్ద రంధ్రం పడి నీరు వృధాగా కిందకు పోతుందని వృధాగా పోయే నీటిని ఆగేవిధంగా చర్యలు చేపట్టాలని,ఈ సమస్యలపై ఖమ్మం కమిషనర్ చొరవ తీసుకొని చెరువు నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు,లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎస్ నవీన్ రెడ్డి,డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి,కత్తుల అమరావతి,గాలి వెంకటాద్రి, మండల నాయకులు జట్ల ఆనందరావు, నల్లమల సత్యనారాయణ,మాచర్ల గోపాల్,వేదగిరి మురహరి, గడిపల్లి వెంకటేశ్వరరావు,స్థానికులు రామాచారి,వాకధాని శ్రీహరి,బుడిగ శ్రీను,పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీల తొలగింపుపై ఫోకస్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/జనవరి 20(తరంగాలు):**

అనుమతి లేని ఫ్లెక్సీలు తొలగింపుపై మున్సిపల్ శాఖ ఉక్కు పాదం మోపింది. ఫ్లెక్సీ ల వల్ల ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని కొంతమంది జిల్లా కలెక్టర్కు ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదులను మున్సిపల్ శాఖ పరిగణంలోకి తీసుకొని ఫ్లెక్సీల తొలగింపు శ్రీకారం చుట్టింది. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం ప్రాంతంలో ప్రజలకు ఇబ్బందికరంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సోమవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో తొలగింపుకు చర్యలు తీసుకున్నారు. రామవరంలోని పలు ప్రాంతాల్లో పలు కూడళ్లలో ప్రమాద భరితంగా ఉన్నటువంటి ఫ్లెక్సీలను మునిసిపల్ సిబ్బంది వాటిని తీసివేయడం జరిగింది. ఎన్నో రోజులుగా ఫ్లెక్సీలు ప్రజలకు వాహనాదారులకు ఎంతో ఇబ్బందిగా ఉన్న బ్యానర్లు తొలగించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకనుండి ఎవరైనా అనుమతి లేకుండా ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం,2వేల నగదు పంపిణీ



**హుజూర్ నగర్, జనవరి 20,తరంగాలు**

సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణ పరిధిలోనీ చైతన్య కాలనిలో అద్దె గదిలో జీవిస్తున్న కాసార్ల సత్యనారాయణ వృత్తి రీత్యా ఆటో కార్మికుడు తనకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగి సర్జరీ కావడంతో కుటుంబం గడవడం కష్టంగా మారిన విషయం తెలుసుకున్నా వైస్ చైర్మన్ సంపత్ రేడ్డి తన ట్రస్ట్ సభ్యుల ద్వారా సత్యనారాయణ కుటుంబానికి సోమవారం 50 కేజీల బియ్యం, 2వేల రూపాయల నగదు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్బంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఆదుకోవడం, సాటి మనిషికి సాయం చేయడంలో ప్రతి ఒక్కరు అవకాశం ఉన్నంత వరకు నలుగురికి సహాయం చెయ్యడానికి ముందుకు రావాలి అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు సులువ చంద్రశేఖర్, పిల్లి శివశంకర్, పారా సాయి, దగ్గుపాటి బాబురావు , రెడపంగు రాము, కస్తాల రవీందర్, కస్తాల సైదులు, పగిడి నాగేంద్రబాబు, ఉండేటి కిషోర్, నాగన్న, నవీన్, , ఇంజమురి జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అయిన రైతులు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 20(తరంగాలు) ఖమ్మం:**

4 వ విడత రుణమాఫీ అయిన రైతులు దరఖాస్తు చేసుకొని,తిరిగి రుణాలు పొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్,పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.సోమవారం పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ నుండి 4 వ విడత రుణమాఫీ క్రింద 99 మంది రైతులకు 35 లక్షల రుణమాఫీ అయిందనీ,తిరిగి వారు దరఖాస్తు చేసుకుంటే వారికి అదే పైకము రుణముగా ఇవ్వబడుతుందన్నారు.రైతులు సకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకొని 7 శాతం వడ్డీని వినియోగించుకోవాలని అన్నారు.సొసైటీ ద్వారా ఎమ్మార్పీ ధరలకే ఎరువులు పంపిణి చేస్తున్నామన్నారు. త్వరలోనే సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళు నిలిపివేయనున్నామన్నారు. రైతులకు సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు,చౌగాని పాపారావు, సామా జనార్ధన్ రెడ్డి,జరబన సీతారాంబాబు,యర్రంశెట్టి మధుసూధనరావు,మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీ సీఈఓ జీ. లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మండలంలో గ్రామ సభలు



**మఠంపల్లి, జనవరి20,తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల గురించి గ్రామ సభలు నిర్వహించుచున్నట్లు మండల అభివృద్ధి అధికారి బాణాల శ్రీనివాస్ తెలిపారు. కావున ప్రజలు గ్రామ సభలకు హాజరు కావాలని కోరారు.

# ఉచిత పశు వైద్యా శిభిరం



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి20,(తరంగాలు):**
మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, మరియు గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ పశు వైద్య శిబిరంను మండల పశు వైద్యాధికారి డాక్టర్ సి.ఎచ్.రజిత, డాక్టర్ కాకుమాను శ్రీనాథ్ ఉప్పుగల్ పశువైద్యాధికారి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 56పశువులు రాగా 19ఎదుకు రాని 21 దూడలకు నట్టల నివారణ మందులు 3గెదేలకు కృత్రిమ గర్భధారణ 9గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. శిబిరంలో వి.ఏ.కే మంజుల , గోపాలమిత్ర సూపర్వైజర్ ఎంపటి .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులుగుజ్జరి రాజు, చిలువేరు నగేష్,కత్తుల లచ్చయ్య , నుదగోని గోపాల్,ట్రైనింగ్ గోపాలమిత్ర దివ్య,గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అశోక్**




**తొర్రూర్ జనవరి 20, తరంగాలు న్యూస్**
సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సోమవారం రోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభలు పోస్టర్ల ఆవిష్కరించారు. అనంతరం బొల్లం అశోక్ మాట్లాడుతూ, దేశంలో బిజెపి రాజకీయ స్వార్థం అధికార దాహం కోసం దేశ ప్రజలను ముఖ్యంగా యువతను మతం మత్తులో ముంచుతూ అధికారం చేపడుతూ ప్రజలను గత 11 సంవత్సరాలు గా దేశంలో స్వార్థ రాజకీయాలు చేస్తుంది దీనివల్ల ప్రజలకు ఎలాంటి లాభం లేకుండా పోతుందని దేశంలో ఇల్లు లేకుండా కనీసం పూట గడవని పరిస్థితిలో ప్రజలు జీవిస్తున్నారు అని పట్టించుకోకుండా ప్రధానమంత్రి కేవలం అధికారం కోసమే తాతాలాడుతున్నారని దీనికి ఉదాహరణగా బిజెపి మతోన్మాద మణిపూర్ ఘటన చెప్పుకోవచ్చని చెప్పారు ఇటువంటి వాటిని మనం తిప్పి వి కొట్టాల్సిన అవసరం ఉంది కాబట్టి రాబోయే కాలంలో బిజెపికి మతోన్మాద రాజకీయానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలలో చర్చించుకుని ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకోబ్, మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, డొనక దుర్గయ్య, బోర స్వామి, వెంకట్ రెడ్డి, నాగరాజు వెంకన్న శ్రీను, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# గట్టు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



**ఆలేరు ఆర్సీ, జనవరి 20(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలంలోని గట్టు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, వీరితోపాటు మాజీ మాజీ మంత్రి ఎల్మినేటి ఉమా మాధవ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఎల్మినేటి సందీప్ రెడ్డి,తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ ను కార్పొరేషన్ లో కలపొద్దు










**-పల్లె ప్రాంతాలను కార్పొరేషన్ లో కలపడం పేదలకు వ్యవసాయ కూలీలకు నష్టం**
**-రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య**
**-ప్రజల పోరాటానికి సిపిఎం మద్దతు**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
**-కలెక్టరేట్ ఎదుట కార్పొరేషన్ విలీన గ్రామ పంచాయతీల ప్రజలు ధర్నా**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/ జనవరి 20 (తరంగాలు):**
సుజాతనగర్ లోని ఏడు గ్రామ పంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో కలపొద్దని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య డిమాండ్ చేశారు. ఏడు గ్రామపంచాయతీలను కార్పొరేషన్ లో కలపొద్దు అంటూ విలీన గ్రామపంచాయతీ ప్రజలు కలెక్టరేట్ ఎదుట సోమవారం పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. పచ్చని మా గ్రామాలను కార్పొరేషన్ లో కలపొద్దు అంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కార్పొరేషన్ లో ఏడు గ్రామపంచాయతీలను కలుపుతామని ప్రకటించిన తర్వాత సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీల ప్రజలు ఆందోళన చెందుతున్నారనీ అన్నారు. సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం సుజాతనగర్ మంగపేట కోమటిపల్లి లక్ష్మీదేవిపల్లి నరసింహసాగర్ నిమ్మలగూడెం గ్రామ పంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో కలపడం వలన ఈ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ కార్మికులు చిన్న సన్న కారు రైతులు నష్టపోతారని అర్బన్ స్వభావం లేని ఈ గ్రామ పంచాయతీలను కార్పొరేషన్ లో కలపడం వలన ఉపాధి హామీ పథకం రైతు భరోసా పథకం వంటివి రద్దయిపోయి వ్యవసాయ కూలీలు రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో సుమారు ఐదువేల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారని ఉపాధి హామీ పథకం రద్దవ్వడం వలన వ్యవసాయ కార్మికుల బ్రతుకు కష్టంగా మారుతుందన్నారు. ఉపాధి హామీ పథకం రద్దయితే వ్యవసాయ అనుబంధ పనులకు అవసరమైన లబ్ధి పొందే అవకాశం ఉండదని పేర్కొన్నారు. సహకార సంఘాలు కూడా రద్దయిపోయి రైతాంగం ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ వ్యవసాయానికి ప్రభుత్వ సహకారం కోల్పోయే ప్రమాదం ఉందని కార్పొరేషన్ ఏర్పాటు వలన ఈ ఏడు గ్రామ పంచాయతీల ప్రజలకు పరిపాలన కూడా అందుబాటులో ఉండే అవకాశం లేదని ప్రతి చిన్న పనికి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కార్పొరేషన్ ఆఫీస్ కి రావాల్సిన పరిస్థితి ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. కావున పరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండాలంటే ఈ గ్రామాలను కార్పొరేషన్ లో కలపకుండా గ్రామపంచాయతీలు గానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. సుజాతనగర్ మండలం ఏర్పడి ఏడు సంవత్సరాలు అవుతుందని ఇంకా మండల కేంద్రంగానే సుజాతనగర్ అభివృద్ధి చెందలేదనీ రైతులు వ్యవసాయ కూలీలు చేతి వృత్తిదారులు అధికంగా ఉన్న ఈ ఏడు పంచాయతీలను కార్పొరేషన్ లో కలపడం వలన పేద మధ్యతరగతి ప్రజలపై అధిక పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకని ప్రజలకు సంక్షేమ పథకాలు అందుబాటులో ప్రజా పాలన ఉండాలంటే సుజాతనగర్లోని ఈ ఏడు గ్రామ పంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్ లో కలపొద్దని సుజాతనగర్ మండల కేంద్రంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏడు గ్రామ పంచాయతీల విలీన వ్యతిరేక పోరాటానికి సిపిఎం మద్దతు ప్రకటిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. మున్సిపాలిటీలను కార్పొరేషన్ గా అభివృద్ధి చేయడానికి సిపిఎం వ్యతిరేకం కాదని అలాగే అర్బన్ స్వభావం రాని పల్లె ప్రాంతాలను కార్పొరేషన్ లో కలపడం పేదలకు వ్యవసాయ కూలీలకు చిన్న సన్న కారు రైతులకు నష్టమని అన్నారు. అందుకని పల్లె ప్రాంతాలను కార్పొరేషన్ లో కలపడానికి సిపిఎం వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. ఏడు గ్రామ పంచాయతీల ప్రజలు భవిష్యత్తులో కొనసాగించే పోరాటానికి సిపిఎం మద్దతు ఉంటుందని ప్రభుత్వం కూడా పల్లె ప్రాంతాలను కార్పొరేషన్ లో కలిపే విధానం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏవో రమాదేవికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శివరాం ప్రసాద్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లిక్కి బాలరాజు కాలంగి హరికృష్ణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కున్సోత్ ధర్మ సిఐటియు జిల్లా నాయకులు దొడ్డ రవికుమార్ వీర్ల రమేష్ భూక్య రమేష్ తులసిరాం బచ్చలికూర శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యాసా నరేష్ గండమాల భాస్కర్ నాగేష్ జియంపియస్ జిల్లా కార్యదర్శి కాట్రాల తిరుపతిరావు రైతు సంఘం నాయకులు కృష్ణ పుల్లయ్య బాల వెంకటేశ్వర్లు మహిళా సంఘం నాయకులు కుమారి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడు కె రాములు పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి.

**-పాఠశాలల్లో అరాచక శక్తుల జోక్యం పట్ల కఠినంగా వ్యవహరించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి.**
**-టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ డిమాండ్**



**జఫర్గడ్ ప్రతినిధి జనవరి 20,(తరంగాలు):**
రంగారెడ్డి జిల్లా తుక్కుగూడా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు మీద దాడి చేసిన అరాచక శక్తుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జ్ లతో నిరసన తెలపాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీ లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 డిసెంబర్ 21 సాయంత్రం బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా పాఠశాల ఆవరణలో 8వ తరగతి విద్యార్థులకు బోధన చేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కంబాలపల్లి రాములు మోకాలు పొరపాటున అయ్యప్పమాల వేసుకున్న విద్యార్థికి తగిలిందనే నెపంతో డిసెంబర్ 23(సోమవారం) ఉదయం 11 గంటల సమయంలో పాఠశాలతో ఏమాత్రం సంబంధం లేని భక్తుల ముసుగులో ఉన్న అసాంఘిక శక్తులు సుమారు 50మంది ( కొందరు అయ్యప్ప మాల ధారులు, మరికొందరు ఇతరులు) చొరబడి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై దాడి చేసి అసభ్యకర పదజాలంతో దూషించడంతో పాటు విచక్షణ రహితంగా కొట్టారని వేసుకున్న బట్టలు చింపి వేశారని ఆయన వివరించారు. 8వ తరగతి విద్యార్థి కాళ్ళు మొక్కించి అవమానించారని ప్రధానోపాధ్యాయుని విధులకు ఆటంకం కల్పించడమే కాకుండా పాఠశాల కార్యాలయంలో ఉన్న పర్నిచర్ ధ్వంసం చేశారని ఆయన తెలిపారు. అదేరోజు ప్రధానోపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, దాడి చేసినవారు బెదిరించి పిర్యాదు వాపసు తీసుకునేటట్లు చేశారని తదుపరి ప్రధానోపాధ్యాయుడు రాములు తనకు జరిగిన అవమానాన్ని సహించలేక ధైర్యం కూడగట్టుకుని తిరిగి డిసెంబర్ 29న పహాడీషరీఫ్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారని ఆ మేరకు యఫ్ ఐ ఆర్ నెం. 682/2024 నమోదు అయ్యిందని కానీ నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు నిందితులను పోలీసులు అరెస్టు చేయలేదని ఆరోపించారు. లోగడ నిజామాబాద్ జిల్లా కోటగిరి ఉన్నత పాఠశాలలో సైతం మతం ముసుగులో కొందరు అరాచకవాదులు మల్లికార్జున్ అనే ఉపాధ్యాయునిపై ఇదే విధంగా దాడి చేసి అవమానించారని ఇటువంటి సంఘటనలు ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని పాఠశాల్లో ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేస్తున్నాయని కనుక పాఠశాలల్లో ఉపాధ్యాయులపై అరాచక శక్తుల దాడులను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జయప్రకాశ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా 2025 వార్షిక సంఘ జిల్లా క్యాలెండర్ ను పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ యూటీఫ్ ఉపాధ్యాయుల సంక్షేమం ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ యూటీఎఫ్ జఫర్ గఢ్ మండల అధ్యక్షుడు భూక్యా వంశీకృష్ణ, ఉపాధ్యాయులు కడారి వసంత, గాదె వెంకటస్వామి,పొరిక మంజుల పాల్గొన్నారు.

# రామ సురేందర్ నగర్ (జక్కలొద్ది) ప్రజలకు మౌలిక సదుపాయా లు కల్పించండి


**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 20, (తరంగాలు)**

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ జక్కలొద్ది శివారులోని రామ సురేందర్ నగర్ కాలనీ చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కలకోటి శ్యామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ని,శంకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, మురళీధర్ ఆదేశాల మేరకు రామ సురేందర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని కావున సోమవారం రోజు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ని,శంకర్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి చెప్పడం జరిగింది అలాగే రామ సురేందర్ నగర్ కాలనీలో గత నాలుగు సంవత్సరాల నుండి ప్రజలు కనీస వసతులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామ కమిటీ అధ్యక్షులు వివరించారు. మాకు కనీస వసతులైన కరెంటు వాటర్ రోడ్లు వేయాలని కమిటీ సభ్యులు అందరు వేడుకోవడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులైన గోపాల నవీన్ రాజుని,శంకర్ రెడ్డికి



జక్కలొద్ది సమస్యలన్నీ మంత్రి కొండ దంపతులు కొండ సురేఖ, మురళీధర్ ల దృష్టికి తీసుకెళ్లి వెంటనే మీకు మౌలిక సదుపాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. తమ విన్నపం స్వీకరించి జక్కలొద్ది ప్రజలకు మౌలిక సదుపాయాలైన రోడ్లు,డ్రైనేజీలు,విద్యుత్ స్తంబాలు, లైట్లు,మంచినీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్న రాష్ట్ర నాయకులు నవీన్ రాజ్ కి శంకర్ రెడ్డికి తమ గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గ్రామ అధ్యక్షులు కలకోటి శ్యామ్ అన్నారు కరెంట్ లేక చాలా చోట్ల వీధి దీపాలు లేవాని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనిపై సత్వరమే చర్యలు తీసుకోనేలా చూస్తామని రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్,శంకర్ రెడ్డి అన్నారు.ఇదేగాక రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని చెప్పిన వెంటనే టెండర్లు అయిన వర్క్‌లను త్వరితగతిన పూర్తి చేసేలా మంత్రి కొండ సురేఖ కి చెప్పి చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, సభ్యులు మైదం వినోద,దుప్పటి రమ్య,తూర్పటి కవిత,పల్లపు కోమల,పోకల సునీత, సట్ల రజిత,పప్పు స్వరూప, సుగుణ, నవ్య,హేమ,సౌరం కుమార్,పాండవుల శంకర్,పుట్ట అనీల్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గజ్జ చందు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లాయిగూడెంలో ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడా పోటీలు




**ఆలేరు ఆర్సీ,జనవరి 20(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం గ్రామంలో తడిసిన విమలమ్మ జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి సహకారంతో జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు సంక్రాంతి సందర్భంగా ఆదివారం ముగిశాయి. ఇందులో 70 మ్యాచులు అడగా మొదటి బహుమతి 20016/- ం షిల్డ్ ఫ్రెండ్స్ యూత్ పుల్లయిగూడెం, రెండోవ బహుమతి 10016/- ం షీల్డ్ రహీంఖాన్ పెట్ యూత్, మూడవ బహుమతి 6016ం షీల్డ్ మోత్కూరు (వేంకటేశ్వర కాలని), నాల్గవ బహుమతి 3016ం షీల్డ్ రాయిపల్లి యూత్ గెలుపొందారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎసిపి బొట్టు క్రిష్ణయ్య, ఆత్మకూరు(ఎం) ఎస్ ఐ కృష్ణయ్య, గ్రామ పెద్దలు బత్తిని యాదగిరి, కృపాకర్ రెడ్డి, రాములు,శ్రీనివాస్ రెడ్డి,అర్గనైజర్స్ వేణు,మహేష్, పద్మారెడ్డి,శ్రీకాంత్, మహేష్ యువతి,యువకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో







**-డ్రగ్స్ రహిత తెలంగాణ పోస్టర్ ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్**
**-పాల్గొన్న వరంగల్ నార్కోటిక్ డీఎస్పీ సైదులు, సిఐ రవీందర్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి,జనవరి 20, (తరంగాలు)**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం చేపట్టబోతున్న కార్యక్రమ ప్రచార పోస్టర్ ను సోమవారం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్య వినియోగం లేని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యాంటి నార్కోటిక్ బ్యూరో వరంగల్ డీఎస్పీ సైదులు,సిఐ రవీందర్, తెలంగాణ టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,జాయింట్ సెక్రటరీ రావుల నరేష్,జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్,ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కందికొండ గంగరాజు,లింగబత్తిని కృష్ణ, ఈద శ్రీనాథ్,అశోక్, కార్యనిర్వాహక సభ్యులు నీరుటి శ్రీహరి,అవినాష్, మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం.



**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి 20,తరంగాలు**

9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సూర్యాపేట జిల్లాలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మద్దిరాల లో గలమహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ బాలికల విద్యాలయంలో విద్యార్థిని వల్లపు హర్షిత తొమ్మిదో తరగతి చదువుతుంది.సంక్రాంతి సెలవులకు ఊరెళ్ళిన అనంతరం సోమవారం ఉదయం విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలకు తిరిగి తీసుకొచ్చారు. ఇదే గురుకుల కళాశాలలో ఆత్మహత్యకు ప్రయత్నించిన విద్యార్థిని అక్క ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నది. పాఠశాలలోకి వచ్చినా అనంతరం తమ లగేజ్ బ్యాగులను గదిలో ఉంచిన అనంతరం విద్యార్థిని వల్లపు హర్షిత నేరుగా డార్మెటరీ కి వెళ్లి చున్నీతో ఉరివేసుకున్నట్టు తమకు ఇద్దరు విద్యార్థులు సమాచారం ఇచ్చారని ప్రిన్సిపల్ విలేకరులకు వివరించారు. ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నాన్ని గమనించిన ఉపాధ్యాయులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉంది. పట్టణ సీఐ వీర రాఘవులు ఆసుపత్రి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఆత్మహత్యకు ప్రయత్నించిన విద్యార్థిని స్వగ్రామం చివ్వెంల మండలం బీబీ గూడెం గ్రామం.

# అక్రమ కూల్చివేతలను అడ్డుకుంటాం

**-బాధితులకు అండగా నిలుస్తాం**
**-ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 20(తరంగాలు)**

ఖమ్మం : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం దాటినప్పటికీ ప్రజా పాలన అనే పేరుతో ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే పాలనగా మారింది సమస్యల పరిష్కారానికి బదులు సంచనాల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమయం కేటాయిస్తుంది ఇవాళ రాష్ట్రంలో ఏం జరుగుతుందో మనందరం చూస్తున్నాం.ప్రభుత్వం ప్రత్యర్థుల మీద విషం చిమ్ముతుంది.ప్రజల దృష్టి మరల్చడానికి ఒక డైవర్షన్ పాలిటిక్స్ కు ప్రయత్నం చేస్తూ హైడ్రా పేరుతో హైడ్రామా మూసీ నది ప్రక్షాళన అని పేద బలహీన వర్గాలు నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను ఈరోజు ఉన్న ఫలంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూలగొడుతున్నటువంటి పరిస్థితిని కూడా మనం చూస్తూ ఉన్నాం.అదే తరహాలో ఈరోజు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 30 డివిజన్ సుందరయ్య నగర్ రోడ్డులో నివసిస్తున్నటువంటి పేదల ఇండ్లకు 80 అడుగులకు మార్కింగ్ చేసి ఉన్నపలంగా వాళ్ళని ఖాళీ చేయాలంటూ మీ ఇల్లులు కూలగొడతామంటూ వారిని భయభ్రాంతులకు గురి చేయటం జరుగుతుంది వాస్తవానికి ఆ రోడ్డు రద్దీగా ఉండేటువంటి రోడ్డు కాదు ఆ రోడ్ అటు సైడ్ మున్నేరు ప్రభావిత ప్రాంతం స్థానికులంతా అసలు మాకు ఈ 30 అడుగుల రోడ్డు సరిపోతుంది అంత పెద్ద రోడ్డు ఎందుకు అని చెప్పినా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తూ ఉన్నారు. గతంలో ఖమ్మం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఆధ్వర్యంలో మురికి కూపంగా ఉన్న ఈ ప్రాంతాన్ని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి ఆహ్లాదకరంగా పార్కులను తీర్చిదిద్ది ఒక మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేశారు.మరి ఈరోజు ఈ విధంగా ఇండ్లకు మార్కింగ్ చేసి ఇండ్లని కూలగొట్టాలని చూస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, వారి కార్పొరేటర్ల తో కలిసి పువ్వాడ అజయ్ కుమార్ సూచనల మేరకు ఆ ప్రాంతానికి వెళ్లి బాధితులతో చర్చించి అనంతరం మీడియాతో మాట్లాడారు.మీరు భయపడాల్సిన అవసరం లేదని మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మీ ఇండ్ల జోలికి వస్తే మేమే ముందు నిలబడతాం ఈ విషయంపై కచ్చితంగా కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తాం మీ ఇల్లులు పోకుండా మేము అడ్డుగా నిలబడతామని వారికి ధైర్యాన్ని చెప్పి,మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని తక్షణమే ఈ చర్య పై మీరు క్షుణ్ణంగా పరిశీలించి ఈ రోడ్డు సమస్యని అధికారులతో చర్చించి ఈ పేదల ఇల్లు పోకుండా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముక్కల కమల,మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్,కార్పొరేటర్లు రుద్రగాని శ్రీదేవి ఉపేందర్,తోట ఉమారాణి వీరభద్రం,పసుమర్తి రామ్మోహన్,బుడిగం శ్రీనివాస్,మాటేటి అరుణ నాగేశ్వరరావు,మోతారపు శ్రావణి సుధాకర్,కూరాకుల వల్ల రాజు,డోన్ వాన్ సరస్వతి రవి,పల్లా రోసిలీనా,పగడాల శ్రీవిద్య, దాదే అమృత, యూత్ నాయకులు మాటేటి కిరణ్ ముక్కాల రాజేష్ స్థానిక నాయకులు బైరుమల్లు మధు,ధారావతు నరేష్, కందుల నాగరాజు,రాధా,నాగేందర్ బాబు, గోపి, సతీషు,ఎర్ర వెంకటేష్, గోపాల్, క్రాంతి,అజయ్, నవీన్,నరేష్,సుంకరి చంద్రశేఖర్,బ్రహ్మాజీ,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 216 కిలోల గంజాయి దహనం



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 20(తరంగాలు) ఖమ్మం :**

వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో సోమవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు.ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన,సీజ్ చేసిన 216 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్,టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలొ ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టేజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు.ఖమ్మం త్రీ టౌన్,ఖమ్మం ఖానాపురం హావేలి,,వేంసూరు, వి.యం. బంజారా, వైరా, ఎర్రుపాలెం, మధిర,బోనకల్లు, కారేపల్లి, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 18 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా,అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు.జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎడిటర్ : గడ్డం వారరాజా
తరంగాలు జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

## సోమారం,జామల్ పూర్ గ్రామాల్లో ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్



**పర్వతగిరి,జనవరి 20,(తరంగాలు)**
సోమవారం రోజు ఇందిరమ్మ కన్స్టిట్యూన్సీ స్పెషల్ ఆఫీసర్ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో వసుమతి సోమారం,జమాల్ పూర్ గ్రామ పంచాయతీ లలో ప్రభుత్వ ప్రాదాన్య కార్యక్రమాలు అయిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ లబ్దిదారుల ఫీల్డ్ వెరిఫికేషన్ చేస్తున్న తీరును పరిశీలించడం జరిగింది.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్,ఏఈవో రాజేష్,డీటీ హారతి,టెక్నికల్ అసిస్టెంట్ అన్వేష,పంచాయతీ కార్యదర్శులు అశోక్, పాషా,ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా నిర్మూలనలో భాగంగా స్పెషల్ డ్రైవ్



**పర్వతగిరి, జనవరి 20,(తరంగాలు)**
తెలంగాణ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కమినర్,వరంగల్ డిప్యూటీ కమినర్ వరంగల్ ఎక్సైజ్ సూపరిండెంట్ ల ఆదేశాల మేరకు,గుడుంబా నిర్మూలన కొరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రొహిబిషన్& ఎక్సైజ్ స్టేషన్ వర్ధన్నపేట పరిధిలోని పర్వతగిరీ,మండలంలోని తూర్పు తండ,ఏనుగల్లు , మూడేడ్దుల తండ గ్రామ పరిసరాలలో వర్ధన్నపేట అధికారులు సిబ్బంది మరియు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ వరంగల్, అధికారి,సిబ్బంది కలసి నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించినారు.ఒక్క వ్యక్తి పై కేసు నమోదు చేసినారు వారి వివరాలు అజ్మీరా వాగ్య తండ్రి సోమ్లా గ్రామం తూర్పు తండ ఈ దాడులలో 10 లీటర్ల నాటు సారాయి,25 కిలోల నల్ల బెల్లం 10 కిలోల పటిక స్వాధీన పరచుకుని 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసము చేయనైనది ఇట్టి దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరూప, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ వరంగల్, ఇన్స్పెక్టర్ రమేశ్ చెందర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సరిత,పర్వతగిరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. ప్రవీణ్,కానిస్టేబుల్ లు వై శరత్ కుమార్,ఎస్ అనిల్ కుమార్,వంశీకృష్ణ, పరుశురాం, జగదీష్, సంతోష్,రాజమౌళి పాల్గొన్నారు.

## సి ఆర్ వి.ఫ్రాంక్లిన్ ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూం ప్రారంభించిన

**-నల్లబెల్లి ఎస్సై. వి.గోవర్ధన్**



**నల్లబెల్లి,జనవరి 20, తరంగాలు:**
నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాలులో చింతకింది కుమారస్వామి ఏర్పాటు చేసిన ఫ్రాంక్లిన్ ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూంను. సోమవారం.ఎస్ ఐ. వి.గోవర్ధన్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలో చమురు వాడకం పెరిగి ధరలు పెరగడమే కాకుండా పర్యావరణం దెబ్బతింటుందన్నారు.ప్రతీ ఒక్కరూ పర్యావరణా న్ని కాపాడవలసిన బాధ్యత తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వాలు కూడా ఎలక్ట్రిక్ వాహనాలనే ప్రోత్సాహిస్తుండటంతో అనేక కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలు తయారు చేస్తున్నాయన్నారు, రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలే ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు.వాహనదారులకు ఇంధనం కోసం డబ్బు ఖర్చు తగ్గడమే కాకుండా, అన్ని రకాల సౌలభ్యాలు ఈ ఎలక్ట్రిక్ మోటార్స్ వలన ఉంటాయన్నారు, ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ విషయంలో ఫ్రీగా చేస్తూ ప్రోత్సాహిస్తుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలన్నారు. మహిళలకు, చిరు వ్యాపారస్తులు,అందరూ ఎలక్ట్రిక్ వాహనాలనే వాడటానికి చొరవ చూపాలన్నారు.నల్లబెల్లిలో సిఆర్ వి ఎలక్ట్రిక్ వాహన షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్రాంక్లిన్ ఎలక్ట్రిక్ మోటార్స్ ప్రతినిధి గడ్డం అప్పయ్య దాస్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ లు మామిండ్ల మోహన్ రెడ్డి,చీకటి ప్రకాష్, బీజేపీ నాయకులు రేవూరి నర్సింహ రెడ్డి.నాగెల్లి తిరుపతి రెడ్డి,గోనెల నరహరి, సిపిఎం నాయకులు బొడిగె సమ్మయ్య,కె వీరమల్లు, నిన్నే సాహెబ్,వైశాలి వీరాస్వామి బోగ భద్రయ్య,భూస కూమార్ స్వామి,శ్రీహరి,కోల లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# పీడిత ప్రజల విప్లవ పోరాట మహాయోధుడు లెనిన్

**తొర్రూర్ జనవరి 20,తరంగాలు న్యూస్..**
ప్రపంచ పీడిత ప్రజల కోసం జీవితాన్న త్యాగం చేసిన విప్లవ యోధుడు అని సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి, ముందంపల్లి వీరన్న అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా జనవరి 21న హైదరాబాదులో జరుగు సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో నేడు జనవరి 21న హైదరాబాదులో జరుగు లెనిన్ శత వర్ధంతి పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్ దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా మట్టి మనుషులైన రష్యన్ ప్రజలను విప్లవకార్లుగా మార్చి ప్రపంచంలో మొట్టమొదటి విప్లవ సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేశాడని అన్నారు. చిన్నతనం నుండి కష్టపడుతూ చదువులు కొని విలువైన పుస్తకాలను అద్భుతంగా రచనలు చేశారు. లెనిన్ జీవితాంతం చేసిన కృషి రచనలు ప్రపంచ పీడిత ప్రజలకు మార్గదర్శక నిలుస్తాయని అన్నారు. భారతదేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న సామ్రాజ్యవాద నయా ఉదారవాద ఆర్థిక విధానాలు దేశ ప్రజల మూలుగులను జలగళ్ల పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది శ్రమజీవులు తమ శ్రమను అమ్ముకొన్న వస్తున్న సంపాదన తమ కుటుంబాల పోషణకే సరిపోవటం లేదని అప్పుల పాలై ఆత్మహత్యలు లేదా వలసలు పోవడం



జరుగుతుందన్నారు. మరోవైపు దేశంలో క్రొనీ కాపిటల్ లిస్టులు దేశ సంపదలో 80%తమ సొంత సంపాదనగా మార్చుకోవటానికి మోడీ సర్కార్ సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అపారమైన సహజ సంపదలను దోచుకోవటానికి కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని సవరణలు చేసి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. దేశంలో రోజురోజుకి పెరుగుతున్న పేద ధనిక అంతరాలను నిర్మూలించడానికి లెనిన్ చూపిన సోషలిస్ట్ విప్లవమే ఏకైక పరిష్కారమని అన్నారు. అందుకు లెనిన్ అన్ని వర్గాల పీడిత ప్రజలకు పోరాట దిక్సూచిలా నిలిచాడని కొనియాడారు. హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 21న జరుగు లెనిన్ శతజయంతి సభకు మాస్ లైన్ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, తోపాటుగా భార్గవ, ఎన్ వేణుగోపాల్, కేజీ రామచందర్,పోటు రంగారావు తదితరులు ప్రసంగించనున్నారని తెలిపారు. ప్రజల పెద్ద ఎత్తున హాజరై దీని జయప్రదం చేయాలని కోరారు. మండల నాయకులు తొర్రూర్ డివిజన్ నాయకులు ఊడుగుల రాములు జక్కుల యాకయ్య చింత నవీన్ మండల నాయకులు ఏర్ల వెంకన్న కేశవులు గద్దల వెంకటయ్య, బిక్షం ఐలయ్య, సాయి, లింగం తదితరులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని పేదలందరికీ వర్తింపజేయాలి

**-కార్పొరేషన్ పరిధిలోనీ వ్యవసాయ కార్మికులందరికీ 12 వేలు ఇవ్వాలి**
**-తదనపు కలెక్టర్ పి.శ్రీజ కు వినతి పత్రం**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 20(తరంగాలు)**
ఖమ్మం : ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలానికి చెందిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా వర్తింపజేయాలని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు సీపీఐ (ఎం) రఘునాధపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో వందలాదిమంది ప్రజలు ఈ పథకానికి దరఖాస్తులు చేసి ఉన్నారని వారన్నారు.కానీ పథకం అమలు తీరు వచ్చేసరికి నామమాత్రంగా లబ్ధిదారులందరీని



కుదించినట్టుగా కనబడుతుందన్నారు.గ్రామంలో భూమిలేని పేదలు అనేకమంది ఉంటే కేవలం గ్రామానికి 10 నుంచి 20,30 మందిని మాత్రమే లబ్ధిదారులుగా లిస్టు ప్రకటించారని వారు తెలియజేశారు.ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా విలీనమైన గ్రామాల్లో నేటికీ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు.కార్పొరేషన్ పరిధిలో ఉన్న వ్యవసాయ కూలీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలన్నారు.ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.కార్పొరేషన్ పరిధిలో ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని, లేనిపక్షంలో పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి,నాయకులు షేక్ రహీం,అక్బర్,మైబు, షరీఫ్,యాకూబ్,లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 20(తరంగాలు)**
ఖమ్మం : ప్రజావాణి దరఖాస్తుల కు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి,సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు.ముదిగొండ మండలంలో క్రొత్తగా నియమించబడిన రేషన్ డీలర్లకు కార్డుల విభజన చేయగా,తమకు సంబంధించిన కార్డులకు సంబంధించి రేషన్ బియ్యం దూరం వెళ్ళితీసుకోవడం జరుగుతున్నట్లు,దీంతో ఇబ్బందిగా ఉందని,రేషన్ కార్డుల సమవిభజనకు కోరగా, ఖమ్మం ఆర్డీవో కు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, మట్యేపల్లి నామారం కు చెందిన చిలక సైదులు, తనకు గల సర్వే నెం. 371,383,386/ఇ,387/ఇ2,388/ఇ2,293/ఏ,297 లోని భూమికి విలువ ధ్రువీకరణ పత్రం ఇవ్వగలందులకు కోరగా,ఖమ్మం ఆర్డీవో కు తగుచర్యకు ఆదేశించారు.వేంసూరు మండలం వేంసూరు గ్రామం నుండి బింగి సత్యనారాయణ,తనకు సర్వే నెం. 103/1/10 లో గల భూమిని రెవెన్యూ అధికారులు పొరపాటున మరొకరి పేరున నమోదుచేసి, పాస్ పుస్తకం జారీచేసారని,విచారించి



న్యాయం చేయాలని కోరగా,కల్లూరు ఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక ప్రకాష్ నగర్ నుండి ఓదెల వనిత,తాను దివ్యాంగురాలినని,తనకు రేషన్ కార్డ్,పెన్షన్ మంజూరుకు కోరగా,డిఆర్డీవో కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.కల్లూరు మండలం ఎర్రబోయినపల్లె నుండి పొట్రూ భారతమ్మ,తన కుమారులు తన 3 ఎకరాల భూమి తీసుకొని,తనను చూడకుండా గెంటి వేశారని,తన పొలం,తనకు ఇప్పించమని కోరగా, కల్లూరు ఆర్డీవో కు విచారించి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి ఎస్కె.రహీమ్, తాను పేదవాడినని, తనకు భార్య, ఇద్దరు పిల్లలు,కిరాయి ఇంటిలో అద్దె కట్టలేని పరిస్థితి ఉందని,ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం కానీ ఇప్పించాలని కోరగా, నగరపాలక సంస్థ కమీషనర్ కు పరిశీలనకై ఫార్వార్డ్ చేశారు. కొనిజర్ల మండలం గోపవరం గ్రామం నుండి మార్కాపుడి సుమలత, తాను బి.టెక్. చదువుకొని, నిరుద్యోగిగా ఇంటి వద్ద ఉన్నట్లు,అవుట్ సోర్సింగ్ లో ఉపాధికై కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామం నుండి కొర్ర సీత,తనకు తల్లాడ మండలం గోపాల్ పేట లో గల సర్వే నెం.241/ఈ/1 గల భూమిని ఆన్లైన్ లో ఎక్కించి,కొత్త పాస్ బుక్ మంజూరుకు కోరగా, అదనపు కలెక్టర్/ఆర్డీవో లకు తగుచర్యకై ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అరుణ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య బ్యాంకులకు ధీటుగా ఋణాలు మంజూరు చేస్తున్న డీసీసీబీ





**-డీసీసీబీ మహాజన సభలో టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

**వరంగల్,20జనవరి,తరంగాలు :** వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకాలుగా డీసీసీబీ ద్వారా ఋణసేవలు అందిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు అన్నారు.వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు అధ్యక్షతన సోమవారం మహాజన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు పరిపాలన నివేదిక,ఆర్థిక సంవత్సరం 2024-25 నకు జారీ చేయబడిన ఆడిట్ సర్టిఫికెట్,బ్యాంకు యొక్క జమ,ఖర్చు, లాభనష్టాలు,ఆస్తులు,అప్పులు మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.ఈ బ్యాంకు తన 32 శాఖల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల,చేనేత సహకార సంఘాల,ఇతర సహకార



సంఘాలలోని సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు ఉచితమైన బ్యాంకులు సేవలు అందిస్తున్నామని,కేవలం వ్యవసాయ ఋణాలు మాత్రమే కాకుండా కాక ఇతర వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకాలుగా ఋణ సేవలు అందిస్తున్నామని, డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని తెలిపారు.అందరి సహకారంతో ఈ బ్యాంక్ టర్నోవర్ 893 కోట్ల నుండి 2000 కోట్ల టర్నోవర్ మైలురాయి దాటిందని తెలుపుటకు సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా తమకు సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికీ బ్యాంకు తరఫున కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, బ్యాంక్ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు సంపెల్లి నర్సింగరావు,కంది శ్రీనివాస్ రెడ్డి, కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి,కాకిరాల హరిప్రసాద్, చెట్టుపల్లి మురళీధర్,గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దొంగల రమేష్,నాయిని రంజిత్,మాడుగుల రమేష్, ఎర్రబెల్లి గోపాలరావు,పోలిపాక శ్రీనివాస్,కే నరేందర్, ఎలుగం రవిరాజా,సంజీవరెడ్డి,డీజీఎం అశోక్, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్,మార్క్ ఫెడ్ చైర్మన్ రంగారావు,డిసిఓలు కోదండరాం,వెంకటేశ్వర రావు, రాజేందర్ రెడ్డి,వాల్య నాయక్,సర్దార్ సింగ్, నాగమణి,అగ్రికల్చర్ జేడి విజ్ఞాన్,విజయ్ భాస్కర్, సురేష్ కుమార్,ఫిషరీస్ ఎడిలు హరీష్,రాజు, డీజీఎం అశోక్,నాబార్డ్ చంద్రశేఖర్,ఏజిఎంలు,కృష్ణ మోహన్, మధు, రాజు,గంప స్రవంతి,గొట్టం స్రవంతి, ఉమ్మడి జిల్లా పాక్స్ చైర్మన్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బడి బయటి పిల్లల గుర్తింపు సర్వే





**జఫర్గఢ్ ప్రతినిధి, జనవరి20, (తరంగాలు):** మండలంలోని ఆవాసా ప్రాంతాల వారిగా క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ఆధ్వర్యంలో 12వ తారీకు నుండి 26వ తారీకు వరకు బడి బయట గుర్తింపు పిల్లల సర్వే ఉంటుందని జఫర్గఢ్ మండలం ఇంచార్జ్ ఎంఈఓ రఘునందన్ రెడ్డి వివరించారు. సర్వే గురించి వివరిస్తూ 6 నుండి 14 సంవత్సరాల లోపు,15 నుండి 19 సంవత్సరాల లోపు బడి బయటి పిల్లలను ఇప్పటివరకు 6 నుండి 14 సంవత్సరాల ఇద్దరినీ మరియు 15 నుండి 19 సంవత్సరాల ఒకరిని గుర్తించడం జరిగిందని తెలిపారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ సర్వే చేస్తున్నప్పుడు తల్లిదండ్రులు వారి యొక్క పిల్లల వివరాలు ఇవ్వాలని తిరిగి వారిని బడిలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మధ్యలో బడి మానేసిన విద్యార్థులను తిరిగి ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ పొందాలని సూచించారు ఈ సర్వేలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పుట్ట స్వామి, ఎం బాబు, రమాదేవి,సునీత పాల్గొంటున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన



**-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి, 20జనవరి,తరంగాలు :** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలే కుమారస్వామి తల్లి పోలే ఎల్లమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది.మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బీ ఆర్ ఎస్ నాయకులు ఎల్లమ్మ పార్థివా దేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఆ కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఘొడిశెట్టి రామారావు,రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, పార్టీ ముఖ్య నాయకులు చిన్నల ఉప్పలయ్య, చందు మల్లేష్, గుడ్ల గురునాథము, కాశ్రబోయిన రాజు,సంకినేని ఎల్లస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిపై దాడి హేయమైన చర్య



**కేసముద్రం,జనవరి 20, (తరంగాలు)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత నెల డిసెంబర్ 23వ తారీకున పాఠశాల వర్కింగ్ అవర్స్ లో బయట నుండి వచ్చిన వారు ప్రభుత్వ పాఠశాలలోని పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు విద్యను అందిస్తున్నటువంటి గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై మూక దాడి చేయడం చాలా హేయమైన అని పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రంగుల శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురు బ్రహ్మ,గురు విష్ణు, గురుదేవో మహేశ్వర,గురు సాక్షాత్ పరబ్రహ్మ అని, అలాంటి గురువును గౌరవించుకునే గొప్ప సాంప్రదాయం ఉన్న ఈ సమాజంలో ఉపాధ్యాయులు రాములు పై భౌతిక దాడి చేయడం,చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం,సిగ్గుచేటు, రాజ్యాంగానికి విరుద్ధం అన్నారు.తక్షణమే ఉపాధ్యాయులు అయిన రాములు పై మూక దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసి చట్టమైన చర్యలు తీసుకొని,దాడి చేసిన వ్యక్తులపై తక్షణం చర్యలు తీసుకుంటే మరొకసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి అని పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం గంగుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమములో సదయ్య,చందర్, నరసింహారెడ్డి,కుమారస్వామి,మధు, మదన్మోహన్, నాగయ్య, శ్రీనివాస్,భద్రా సింగ్, రాజేందర్,నిజామియా, సత్యనారాయణ, శ్రీనివాసులు, లక్ష్మీ కుమారి,శ్రీవిద్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి వినయ రాణిలకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు



**జఫర్గఢ్ ప్రతినిధి, జనవరి 20,(తరంగాలు):** మాజీ ఉపముఖ్యమంత్రి , స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి వినయరాణిలకు పెళ్లిరోజు సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య వారితో పాటుగా అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు తదితరు పాల్గొన్నారు.

# పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రావుల మురళీ కి సన్మానం



**కేసముద్రం, జనవరి 20, (తరంగాలు)** కేసముద్రం పట్టణ మున్నూరుకాపు సోదరుడు రావుల మురళీ కి ప్రాంతీయ రాష్ట్ర రవాణా అథారిటీ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా వారిని కలిసి శాలువాతో సత్కరించిన పట్టణ మున్నూరు కాపు సహోదరులు ఈ కార్యక్రమంలో గుంజపోడుగు కొమ్మన్న, గుంజపొడుగు శ్రీనివాస్, ఆగే రాము, నల్ల కిరణ్ రేణికుంట్ల సుధాకర్, గొట్టం సుభాష్ ,లక్ష్మీనారాయణ , నవీన్ తరాల సుధాకర్, వెంకన్న బనిశెట్టి సత్యనారాయణ, హరిదాసు, వేణుగోపాల్, కస్తూరి వెంకన్న, రేణికుంట్ల శ్రీకర్,అమరేందర్, మధుకర్, మధు, శివుడు, తదితరులు పాల్గొన్నారు.

# అమృతమ్మ భౌతిక దేహానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళి...





**వరంగల్, 20జనవరి, తరంగాలు :** వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు అత్త గుండ్రపు అమృతమ్మ చికిత్స పొందుతూ శ్రీలక్ష్మి హాస్పిటల్ నందు మృతి చెందింది. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రావు,కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహారావు చిత్రపటానికి నివాళులర్పించిన...

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు....**



**ఐనవోలు, 20జనవరి, తరంగాలు** ఐనవోలు మండలం రాంనగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ బోయినపల్లి లక్ష్మీ నరసింహారావు దశదిన కార్యక్రమం సోమవారం వారి స్వగృహంలో జరిగింది. ఈ దశదిన కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరై లక్ష్మీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు,దేవస్థాన చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, మండల అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, ఐనవోలు మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధు, పున్నేలు మాజీ సర్పంచ్ దేవేందర్,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ మండల, గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం పాట

**-ఈనెల 22న వర్ధన్నపేట ఎక్సైజ్ స్టేషన్ లో వేలం నిర్వహణ**

**-వెల్లడించిన ఎక్సైజ్ సీఐ స్వరూప**



**వర్ధన్నపేట,20జనవరి,తరంగాలు :** అక్రమ నాటుసారా,బెల్లం సరఫరా చేసి పట్టుబడిన వాహనాలను వేలం పాట వేస్తున్నట్లు వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు.వర్ధన్నపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 22న ఉదయం 10:30 గంటలకు వర్ధన్నపేట ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ నేరంలో పట్టుబడిన వాహనాల వేలం పాట ప్రక్రియను నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ స్వరూప ప్రకటనలో తెలిపారు.వరంగల్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 22న బుధవారం సోమవారం ఎక్సైజ్ స్టేషన్ వర్ధన్నపేటలో బహిరంగ వేలం పాట నిర్వహించబడునని తెలిపారు.ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు వాహన ధరలో 50 శాతం జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్ వరంగల్ పేరిట డిడి తీయవలెనని తెలిపారు.వాహనాల వివరాలు ఎక్సైజ్ స్టేషన్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొన్నా,వేలంలో వచ్చిన వాహనం తీసుకోని యెడల అతని యొక్క డిడి అమౌంట్ జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

# గ్రామ,వార్డ్ సభలను పటిష్ఠంగా నిర్వహించాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**-నిర్వహణపై అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్**




**వరంగల్,20 జనవరి, తరంగాలు :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి నేటి (మంగళవారం) నుండి నిర్వహించే వార్డు,గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఆర్డీవోలు, నోడల్ అధికారులు,తహసిల్దార్లు, ఎంపీడీవోలతో గ్రామసభల సమర్థ నిర్వహణపై కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ వార్డు, గ్రామసభ ప్రారంభం కాగానే ప్రజాపాలన గ్రామసభలో ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలపై గ్రామ ప్రజలకు వివరించాలన్నారు.ప్రభుత్వ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు గ్రామపంచాయతీలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభ నిర్వహణలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామసభలో అర్హుల జాబితాను ప్రదర్శించాలని అన్నారు. వార్డు, గ్రామ సభ నిర్వహించే షెడ్యూల్ గురించి ముందస్తుగా టాం టామ్ చేయాలన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా నోడల్ అధికారులు, ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఆటోలు అపహరణ

**-కేసు నమోదు చేసిన పోలీసులు**






**వర్ధన్నపేట,20జనవరి,తరంగాలు :** అర్ధరాత్రి ఆటోలు అపహరణకు గురైన ఘటన వర్ధన్నపేట పట్టణంలో చోటుచేసుకుంది.ఈ మేరకు వర్ధన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట పట్టణానికి చెందిన తుమ్మల విజయ్ తన ఆటోను రాత్రి 12గంటలకు ఇంటి ముందు పార్కింగ్ చేశాడు. తెల్లవారుజామున మూడు గంటలకు లేచి చూసే సరికి ఆటో కనిపించలేదు.దీంతో తన ఆటోను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా పట్టణంలోని డీసీ తండాకు చెందిన అంగోతు సుధాకర్ ఆదివారం రాత్రి 9గంటలకు తన ఇంటి ముందు ఆటోను నిలిపాడు.సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు చూసే సరికి ఆటో కనిపించలేదు. దీంతో స్థానిక పోలీసులను ఆశ్రయించగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 21 నుండి 24 వరకు గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి.

**-గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.**

**-అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం.**

**-సంక్షేమ పథకాల అమలకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి.**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**




**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి 20, తరంగాలు** సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్, జిల్లాలోని ఆర్డీవోలు ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తాసిల్దార్లు పంచాయతీ సెక్రెటరీలతో వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల పై ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభ నిర్వహణ గురించి అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలు అమలకు జనవరి 26న ప్రారంభించిన నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం కచ్చితంగా సమయపాలన పాటిస్తూ సభలు నిర్వహించాలని ఎక్కడా ప్రజలకు అసౌకర్యంగా ఉండకూడదని అధికారులు అందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీలు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామపంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రదర్శించాలని గ్రామసభల్లో వచ్చే దరఖాస్తులను స్వీకరించి రిజిస్టర్ను నందు వ్రాయాలని తెలిపారు. గ్రామ సభలకు ఉశ్రుత ప్రచారం చేపట్టాలని ఒక రోజు ముందుగానే గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని పేర్కొన్నారు వాటిపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామసభ ముఖ్య ఉద్దేశం ప్రజలకు స్పష్టంగా వివరించాలని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యతగా వివరించాలని సూచించారు. గ్రామసభల తీర్మాణ పత్రాలను సురక్షితంగా ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ తెలిపారుడేటా ఎంట్రీ కార్యక్రమం జాగ్రత్తగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామసభలు ఉదయం 9 గంటల నుండి ప్రారంభించాలని, రేపు జిల్లాలో 142 గ్రామపంచాయతీలలో , ఐదు మున్సిపాలిటీలలోని 36 వార్డులలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్లో డి ఆర్ డి ఓ ,సీఈఓ వి వి అప్పారావు ,డిపిఓ నారాయణరెడ్డి, డి సి ఎస్ ఓ రాజేశ్వరరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం..

**-విద్యుత్ డిఈ విజయ్, ఎస్సై మురళీధర్ రాజ్**




**కేసముద్రం,జనవరి 20, (తరంగాలు)** కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగల సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి క్రీడలు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీల బహుమతి ప్రధానోత్సవా కార్యక్రమ సభ సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి మాద శ్రీను అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మహబూబాబాద్ డివిజన్ విద్యుత్ శాఖ డిఈ విజయ్,కేసముద్రం మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మురళీధర్ రాజు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కుర్ర మహేష్ గోడిశాల వెంకన్న హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంత గొప్పగా సాంస్కృతిక క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.గ్రామీణ యువత ఉన్నత విద్యా లక్ష్యాలు నైపుణ్యాలు ఏర్పరచుకోవాలని,దురాలవాట్లకు,జల్సాలకు గురై జీవితాలను గందరగోళ పరచుకోవద్దని తెలిపారు. బీహార్ రాష్ట్రంలో దశరథ్ మాంజి కొండలు చీల్చి రహదారి నిర్మించిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని యువత కదలాలని పిలుపునిచ్చినారు. ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ కన్సోలేషన్ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఈ,ఎస్ ఐ చేతుల మీదుగా బహుమతులు అందించినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రైతుసంఘం నాయకురాలు మండల నాగమ్మ ,తులసి మొగ్గ రాజశేఖర్ ,వెంకన్న, మునిత, గ్రామ పెద్దలు మండ శ్రీనివాస్, గొర్రె వెంకన్న ,రాచర్ల రాములు, సత్తయ్య ,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరిటి కొమురయ్య,గాండ్ల యాదగిరి మరియు విద్యార్థి ఉద్యమ నాయకులు,పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులం మాదిగ





**-డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ**

**హనుమకొండ,జనవరి 20, తరంగాలు :** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులం మాదిగ అని డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ అన్నారు.బ్రాడ్ కాన్సెప్ట్ డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ మోహన్ రావు అధ్యక్షతన హంటర్ రోడ్ లోని ఢీ కన్వెన్షన్ సెంటర్లో డీసీపీ పుల్ల శోబన్ కుమార్ కి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హాజరై మాట్లాడుతూ మాదిగలు విద్య ఉద్యోగ రంగాలలో రాణించాలన్నారు . రాజకీయంగా ఆర్థికంగా వ్యాపార రంగాలలో ఉద్యోగ పరంగా స్థిరపడిన మాదిగ కులస్తులందరూ పేదవారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇలా పలుమార్లు కలుసుకోవడం వలన రకరకాల చర్చల ద్వారా ఒకరికొకరం సహాయపడగలుగుతామని, విద్య ఉపాధి పారిశ్రామిక రంగాలలో రాణించాలని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్, ఏసిపి కిషోర్ కుమార్, ఆర్టీవో కొండలరావు, పరంజ్యోతి,డాక్టర్ అన్వేశిని, కమలాకర్, మాదిగ హక్కుల దండోరా పోలిట్ బ్యూరో చైర్మన్ కొమ్ముల బాబు, హనుమకొండ జిల్లా జర్నలిస్ట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఆర్షం రాజ్ కుమార్, డాక్టర్ పులి అనిల్ కుమార్, వీరేశం,గాయకులు పాటమ్మ రాంబాబు, మిట్టపల్లి సురేందర్, బోడ డిన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాతంగి రమేష్,ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ దానయ్య, డాక్టర్ మల్లికార్జున్, భీమదేవరపల్లి ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ తాళ్లపల్లి కిరణ్ తదితర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలి


**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**




**తరంగాలు:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో సోమవారం రోజు సిపిఎం ఆలేరు పట్టణ కమిటీ సమావేశము మొరిగాడి రమేష్ అధ్యక్షతన సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో వందలాది కుటుంబాలు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నారని ఒకే ఇంటిలో రెండు లేదా మూడు కుటుంబాలు ఉండి అవస్థలు పడుతున్నారని ప్రభుత్వాలు పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆలేరు పట్టణంలోని పేదలకు మొదటి విడతలో వెయ్యి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణానికి వివిధ కారణాల రీత్యా అనేక ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకున్నారని దశాబ్దాలుగా ఇక్కడ అద్దె ఇళ్లలో నివాసం ఉండి జీవనం సాగిస్తున్నారని ఆలేరు పట్టణంలో దశాబ్దాలు గడిచినప్పటికీ సెంటు భూమి కొనుక్కోలేని పరిస్థితులలో అనేక పేద కుటుంబాలు ఉన్నాయని ఇండ్ల నిర్మాణం కోసం స్థలం లేని పేదలకు వెంటనే ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రతి సంక్షేమ పథకానికి అర్హత కోసం తెల్ల రేషన్ కార్డును ప్రామాణికంగా చెప్తున్నప్పటికీ గత 15 సంవత్సరాలుగా పేదలకు రేషన్ కార్డు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేశారని దీనివల్ల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా పాలన దరఖాస్తులు చేసుకోవడానికి సైతం రేషన్ కార్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అరులైన పేదలందరికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ పట్టణ నాయకులు వడ్డేమాన్ బాలరాజు బొప్పిడి యాదగిరి కాసుల నరేష్ ఘనగాని మల్లేష్ గొడుగు దాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలో కొత్త రేషన్ కార్డులు జారీ

**మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ తెలిపారు.**



**చెన్నారావుపేట,జనవరి 20, తరంగాలు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన లో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు సుమారు 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందని చెన్నారావుపేట కాంగ్రెస్ మండల పార్టీఅధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, మహిళ చేయూత ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగనుంది.ప్రతి నెల ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యాన్ని పంపిణీ చేయనుంది కాంగ్రెస్ ప్రభుత్వం.మంగళవారం నుండి గ్రామాల్లో జరగబోయే గ్రామ సభలల్లో పాల్గోని కొత్త అప్లికేషన్ లు ఇచ్చి అధికారులకు సహకరించాలి. చెన్నారావుపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ తెలిపారు.

## కలెక్టరేట్ లో దైనందినినీ కాలమానినీల ఆవిష్కరణ

**-దైనందినినీ ఆవిష్కరించిన కలెక్టర్ హన్మంతరావు**



**ఆలేరు ఆర్సీ, జనవరి 20(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ అసోసియేషన్(జిటిఎ)యాదాద్రి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజు సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో జిటిఎ దైనందిని నీ జిల్లా కలెక్టర్ హన్మంతరావు చేతుల మీదుగా, టేబుల్ కాలమాని నీ జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ చేతులమీదుగా మరియూ గోడ కాలమాని నీ జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ చేతుల మీదుగా, ఘనంగా ఆవిష్కరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాద్యాయ అసోసియేషన్ (జిటిఎ) జిల్లా అధ్యక్షుడు పాశం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల శ్రవణ్ కుమార్, టిజిఓ రాష్ట్ర నాయకులు మందడి ఉపేందర్ రెడ్డి, జగన్,జిటిఎ రాష్ట్ర బాద్యులు సైదులు రెడ్డి, మీనాక్షి, జిల్లా కమిటీ సభ్యులు మూర్తి, రమేష్, సలీం, సుదర్శన్ రెడ్డి లింగయ్య, ప్రతిభ, హిమబిందు, సుధాకర్ మురళి, వెంకటేశం మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికపై వార్డు సభలు

**-అధికారులతో సమీక్ష నిర్వహించిన చైర్ పర్సన్ అంగోతు అరుణ**





**వర్ధన్నపేట,20జనవరి, తరంగాలు :** ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికపై వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ తెలిపారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన వార్డు సభలపై మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయబోయే నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులను నేటి నుండి ఈనెల 24 వరకు నిర్వహించే వార్డు సభల్లో గుర్తించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లపై వార్డు సభలు ఏర్పాటు చేయుటకు క్లస్టర్ ఇంచార్జ్, వార్డు అధికారులకు సూచనలు చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ఇ.సుధీర్ కుమార్,వార్డు కౌన్సిలర్లు భూక్య సరిత,మంచాల రామకృష్ణ,తుమ్మల రవీందర్, క్లస్టర్ ఇంచార్జిలు, వార్డు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేసిన

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హనుమకొండ ప్రతినిధి, 20జనవరి, తరంగాలు:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం బృందావన్ కాలనీ కి చెందిన పాలకుర్తి భాగ్యలక్ష్మి ఇంటి పైన బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ లైన్లు తగిలి గత సంవత్సరం మార్చిలో మృతి చెందింది.సోమవారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ తరుపున పాలకుర్తి భాగ్యలక్ష్మి కి మంజూరైన ఎక్స్‌గ్రేషియా 5 లక్షల రూపాయల చెక్కును ఆమె భర్త మల్లయ్య కు వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ.డి కే.రాజు, లైన్ ఇన్స్పెక్టర్ మొగిలయ్య, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి దంపతులు





**ఐనవోలు,20జనవరి,తరంగాలు :** మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ఈవో ఎమ్మెల్యే దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.స్వామి వారికీ ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు చేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి,వినయ రాణి దంపతులకు స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఎమ్మెల్యే శ్రీహరి దంపతులకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# అర్హులైనవారికి రేషన్ కార్డు ఇవ్వాలి న్యూడెమోక్రసీ

ప్రజాపాలనలో దరఖాస్తు చేసినవారికి రేషన్ కార్డులు ఇవ్వాలి.

సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ



**పాలేరు ఆర్సీ 20జనవరి (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం తాసిల్దార్ కి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ.వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీమా మండల నాయకులు మాగి వెంకన్న మాట్లాడుతూ. హస్నాబాద్ గ్రామంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారికి రేషన్ కార్డులు ఇవ్వాలి. పేద మధ్యతరగతి కుటుంబాలకి అన్యాయం జరగకుండా గత ప్రభుత్వంలో కూడా రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్నవారికి సమానమైన పద్ధతిలో రేషన్ కార్డ్స్ ఇవ్వలేదు. పెళ్లి అయ్యి ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉన్న వారికి ముందుగా ప్రాధాన్యత ఇచ్చి, మొదటి విడతలో రేషన్ కార్డులు మంజూరు చెయ్యాలి అన్నారు.ఈ కార్యక్రమంలో హస్నాబాద్ గ్రామ సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు మాగి లక్ష్మయ్య ,మాగి రాకేష్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాలు పారదర్శకంగా గ్రామసభల ద్వారా జరగాలి.

-ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేసిన బీఎస్పీ, బీఆర్ఎస్,నాయకులు.



**పాలేరు ఆర్సీ .20జనవరి(తరంగాలు)**
కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రవేశపెట్టబోయే,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం రూ. 12000 /- లను, ఒక సంవత్సరం నకు కటఫ్ చేయకుండా 3,లేదా 5 సంవత్సరాలను పరిగణలోకి తీసుకోని ఉపాధి హామీ జాబ్ కార్డు , కలిగి వున్నా, ప్రతి ఒక్కరికి, రూ. 12000/- లు, ఇవ్వాలని, అలాగే,రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,ఆత్మీయ భరోసా, మొదలైన సంక్షేమ పథకాలు జనవరి 26వ తారీఖున, ప్రారంభమయ్యే పథకాలన్నింటికీ గ్రామసభలో అధికారులు పారదర్శకత పాటించి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని. బిఎస్పి. నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే,బీఎస్పీ జిల్లా ట్రెజర్ ఎన్నబోయిన రమేష్ యాదవ్,బీఆర్ఎస్, మండల నాయకులు గుగ్గిల అశోక్,గంట కృష్ణ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మండల తహసిల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలో పారదర్శకత పాటించి అర్హులైన ప్రతి వారిని ఎంపిక చేయాలని అదేవిధంగా వాన కాలంలో రైతు భరోసా ఆగినందున దానిని కూడా కలిపి ఏకకాలంలో రెండు పంటల రైతు భరోసా డబ్బులు రైతు భరోసా డబ్బులు జమ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభ ద్వారా అధికారులు రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేయాలన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి వినయరాణిలకు పెళ్లిరోజు శుభాకాంక్షల వెల్లువ



**జఫర్గడ్ ప్రతినిధి జనవరి 20 (తరంగాలు):**
కడియం శ్రీహరి-వినయ రాణి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఐనవోలు లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శుభాకాంక్షలు తెలియజేసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు చల్ల రాజు,కాంగ్రెస్ నాయకులు టేకుమట్ల ఐలయ్య, ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టదా?

-ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారు?

-ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి ప్రభుత్వ ఐటిఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి



**ఆలేరు ఆర్సీ, జనవరి 20:(తరంగాలు):**
గత పది సంవత్సరాల నుండి అనేకమంది ప్రజలు ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే రోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా? ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణం భువనగిరి ఐటిఐ దగ్గర జాతీయ రహదారి పైన అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సోమవారం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే దాటి రామకృష్ణాపురం పెంచికల్ పహాడ్ తో పాటు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు. ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా నర్సింహ, అమరెందర్ పాల్గొని మాట్లాడుతూ రామకృష్ణాపురం , పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి భువనగిరికి ఇతర ప్రాంతాలకు నిత్యము వివిధ అవసరాల కోసం విద్యా, వైద్యము, ఉపాధి, వ్యాపారము, చేతివృత్తిదారులు, రైతులు, వ్యవసాయ కూలీలు వందలాదిమంది రాకపోకలు కొనసాగిస్తున్నారని అన్నారు. కానీ రోడ్డు దాటడానికి సరైన మార్గం లేక అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో రోడ్డు దాటుతూ ప్రమాదాలకు గురై తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఇప్పటికే కేర్చుపల్లి మాజీ సర్పంచి భర్త బాలరాజు, చీమల కొండూరుకు చెందిన బుగ్గ కిష్టయ్య, పోచంపల్లికి సంబంధించి సత్తిరెడ్డి లాంటి వాళ్లు 20 మందికి పైగా చనిపోయి 80 మందికి పైగా గాయపడి అంగవైకల్యంతో వికలాంగులుగా మారారని ఆవేదన వెలిబుచ్చారు. గాయపడిన వాళ్లు తమ వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేశారని నేటికీ పని చేసే పరిస్థితులలో వారు లేరని, చనిపోయిన వ్యక్తుల కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆనాడు రోడ్డు నిర్మాణం జరిగిన నాడే అండర్ పాస్ నిర్మాణం చేపట్టేది ఉండెనని ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు, జిల్లా కలెక్టర్, స్థానిక పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు స్పందించి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అండర్ పాస్ నిర్మాణం కోసం తగిన బాధ్యత తీసుకోవాలని, చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ప్రమాదంలో గాయపడి వికలాంగులైన వారికి నష్టపరిహారంతో పాటు నెల నెల పెన్షన్ ఇవ్వాలని లేకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య, కో-కన్వీనర్లు మండడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, సిల్వేరు మధు, కళ్లెం సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకటేశం, భువనగిరి మండలం మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, పెంచికలపహాడు మాజీ సర్పంచ్ సిల్వేరు పుష్ప, బొల్ల ఐలయ్య, వీరవెల్లి మాజీ ఎంపిటిసి రాచమల్ల లక్ష్మి, కేర్చిపల్లి మాజీ సర్పంచి దయ్యాల విజయ, సింగిల్ విండో డైరెక్టర్ చింతల వెంకటరెడ్డి, ఆయా గ్రామాలకు సంబంధించిన వాకిటి వెంకటరెడ్డి, కొలను రామ్ రెడ్డి, బుగ్గ చంద్రమౌళి, దొడ్డి బిక్షపతి, కొమురవెల్లి వెంకటరెడ్డి, బాలల రాములు, భువనగిరి రాములు, శివ,రాహుల్, చంద్రమౌళి, భాగ్యమ్మ, పుష్ప, శేఖర్ రెడ్డి, అశోకు, బలరాం, పారిజాత, జనార్ధన్, అశోక్, యాదగిరి, మైసయ్య, పోషయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి






-ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు

-గ్రామ సభలలో సంక్షేమ పథకాలు అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి

-చిట్టచివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందాలి ఇది నిరంతర ప్రక్రియ

-గ్రామ సభలలో సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు

-జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో/జనవరి 20(తరంగాలు):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రేపటినుండి నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దార్లు మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు ఎంపీఓలు పంచాయతీ సెక్రటరీలు సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటినుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఈ వార్డులో ఏ రోజు గ్రామ సభలో నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు మైక్ సెట్ లు త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీలకు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు. చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి వ్యవసాయ శాఖ ఏడిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు భరోసా భూములను సర్వే చేసిన ఆర్ ఐ అనిల్ బాబు

**జఫర్గడ్ ప్రతినిధి,జనవరి 20 (తరంగాలు) :**
మండలంలోని సాగరం గ్రామంలో రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు గాను వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిల్ బాబు ఏవో కరుణాకర్ రెడ్డి,ఎ ఈ ఓ,సీనియర్ అసిస్టెంట్,తదితరులు పాల్గొన్నారు.

